RNI NO : APTEL/2022/82921. TGTEL/26/A3256

మహాని న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

సోమవారం 16 నవంబర్ 2026 | ఎడిటర్ : ఈధ సుజాత | సంపుటి : 13 | సంచిక : 170 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహాన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551



కొత్త పింఛన్లు 4.63 లక్షలు

- లబ్ధిదారుల్లో అత్యధికంగా వితంతువులు 2.77లక్షలు, దివ్యాంగులు లక్ష మంది
- ఈ నెల 19న లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమకు ప్రభుత్వం ఏర్పాట్లు
- ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా నగదు బదిలీకి శ్రీకారం

హైదరాబాద్

చేయూత సామాజిక పింఛన్ పథకం ఆశావహులకు శుభవార్త. కార్యాలయాల్లో ఏళ్లుగా నిరీక్షిస్తున్న 'చేయూత' దరఖాస్తులకు ప్రభుత్వం మోక్షం కల్పించింది. రాష్ట్రంలో కొత్తగా 4,63,857 మందికి పింఛన్లు మంజూరు చేసింది. ఈ నెల 19న పింఛన్ సొమ్మును లబ్ధిదారుల వ్యక్తిగత బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేయనుంది. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఈ నగదు బదిలీ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. కొత్త పింఛన్ల నగదు బదిలీకి ఇప్పటికే ఆర్థిక శాఖ ఆమోదం తెలిపింది. ఇందుకు అవసరమైన అదనపు బడ్జెట్‌ను కూడా ప్రభుత్వం మంజూరు చేసింది. నగదు బదిలీ ప్రక్రియను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలోని సెర్ప్ యంత్రాంగం పర్యవేక్షిస్తోంది. వితంతువులే అత్యధికం: కొత్తగా పింఛన్లు మంజూరైన వారిలో వితంతువులు సగానికి పైగా ఉన్నారు. - మిగతా3లో

ప్రత్యేక ఆర్థిక సాయం అందించాలి

- రూ.30 వేల కోట్లు ఇవ్వండి
- కరువును అధిగమించేందుకు ప్రత్యేక ఆర్థిక సాయం చేయండి
- ప్రధాని మోదీకి సీఎం రేవంత్‌రెడ్డి వినతి
- రాష్ట్రంలో 365 మండలాల్లో కరువు పరిస్థితులు
- పంటలు నష్టపోయిన రైతన్నలను ఆదుకోవడానికి, గ్రామీణ ఉపాధిని పెంచడానికి సహకరించాలి
- రాష్ట్ర సాగునీటి ప్రాజెక్టుల వివాదాల పరిష్కారానికి, అనుమతుల విషయంలో చొరవ చూపండి
- తుమ్మిడిహెట్టి నిర్మాణానికి మహారాష్ట్రను ఒప్పించండి
- సమ్మక్క--సారలమ్మ బరాజ్‌కు ఛత్తీస్‌గఢ్ నుంచి ఎన్‌వోసీ ఇప్పించండి
- ఎఫ్‌ఆర్‌బీఎం రుణ పరిమితిని 3.5 శాతానికి పెంచాలన్న సీఎం
- గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌కు, ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు రావాలంటూ ఆహ్వానం



న్యూఢిల్లీ

ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో నెలకొన్న తీవ్ర కరువు పరిస్థితులను అధిగమించేందుకు తక్షణమే రూ.30 వేల కోట్ల ప్రత్యేక ఆర్థిక సాయం అందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఆదివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేశారు. వర్షాభావ పరిస్థితుల వల్ల రాష్ట్రంలోని 365 మండలాలను కరువు ప్రభావిత ప్రాంతాలుగా ప్రకటించాల్సి వచ్చిందని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న రాష్ట్ర సాగునీటి ప్రాజెక్టులకు అనుమతులు వచ్చేలా చూడాలని, అంతర్రాష్ట్ర వివాదాల పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. న్యూఢిల్లీలో 7, లోక్ - మిగతా3లో



మోదీపై అవినీతి మరక లేదు!

- కాంగ్రెస్‌పై అమిత్‌షా నిప్పులు..
- 12 లక్షల కోట్ల కుంభకోణాలంటూ ఆరోపణలు
- 12 ఏళ్ల పాలనలో నాలుగు అణాల అవినీతి ఆరోపణ కూడా లేదు
- రాహుల్‌కు అధికారం కావాలంటే గ్రామాల్లో పర్యటించాలి
- భారత్ సమిట్ వ్యాఖ్యలపై బీజేపీ--కాంగ్రెస్ మధ్య మాటల యుద్ధం

ఏపీ, ఒడిశాలకు తుపాను హెచ్చరికలు జారీ..

- బంగాళాఖాతంలో తీవ్ర తుపానుగా బలపడనున్న వాయుగుండం
- గురువారం నాటికి ఆంధ్రప్రదేశ్ తీరానికి చేరుకునే అవకాశం
- ఉత్తరాంధ్ర జిల్లాల్లో గురు, శుక్రవారాల్లో భారీ వర్షాల సూచన
- కోస్తా తీరం వెంబడి గంటకు 40 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు
- మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లవద్దని అధికారుల హెచ్చరిక





శ్రీవారి భక్తులకు ఎస్వీ మ్యూజియం ఎంట్రీ

- ప్రత్యేక ఆకర్షణగా 'బ్రహ్మాండం గ్యాలరీ'
- లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆధునిక ఎస్వీ మ్యూజియం
- టీసీఎస్ సాంకేతిక సహకారంతో 14 ప్రత్యేక గ్యాలరీలు
- నవంబర్ 16 నుంచి సాధారణ భక్తులకు సందర్శన అవకాశం
- ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు అనుమతి
- ప్రవేశ రుసుము ఒక్కొక్కరికి 50 రూపాయలు మాత్రమే



అయ్యప్ప భక్తులకు శుభవార్త..

తెలుగు రాష్ట్రాల నుంచి కొల్లాంకు ప్రత్యేక రైళ్లు

నెహ్రూ వారసత్వాన్ని చెరిపేయడం సాధ్యం కాదు!

- బీజేపీ, ఆరెస్సెస్‌పై కాంగ్రెస్ ధ్వజం
- నెహ్రూ చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయి
- వాస్తవాలు, విజ్ఞానంతో దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి
- ప్రధాని మోదీనే అతిపెద్ద చరిత్ర వక్రీకర్త.. జైరాం రమేశ్ వ్యాఖ్యలు





పేదల బియ్యంపై దళారుల కన్ను!

రేషన్ పంపిణీ మొదలవగానే రంగంలోకి అక్రమ వ్యాపారులు

కిలో రూ.18కు కొనుగోలు.. రూ.24కు హోల్‌సేల్ విక్రయాలు

వేకువజామునే రహస్యంగా తరలింపు.. ఇతర రాష్ట్రాలకు సరఫరా

డీలర్ల పాత్రపైనా అనుమానాలు.. అధికారుల నిఘా ఏది?

కాసుల కోసమే సి-సెక్షన్

- అవసరం కన్నా ఆర్థిక ప్రయోజనాలే లక్ష్యంగా సిజేరియన్లు
- రాష్ట్రంలోని ప్రైవేటు ఆసుపత్రుల్లో ఏకంగా 83.9 శాతం
- ఏడు జిల్లాల్లో 90 శాతంపైనే..
- కామారెడ్డిలో అత్యధికంగా 95.2 శాతం
- తెలంగాణలో దేశంలోనే అత్యధికంగా 62.2 శాతం సి--సెక్షన్లు..
- ప్రభుత్వ ఆస్పత్రుల్లో తగ్గిపోతున్న ప్రసవాలు
- వైద్యులు, సిబ్బంది కొరత, ప్రసూతి సేవల్లో సమస్యలే కారణం!



హైదరాబాద్

నెలలు నిండిన గర్భిణుల్లో సాధారణ కాన్పుకు అవకాశం ఉన్నా.. ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్తే సిజేరియన్ అంటున్నారా? గర్భిణి పరిస్థితి, ఆరోగ్యం కంటే ఆసుపత్రుల ఆర్థిక ప్రయోజనాలే ప్రధానంగా మారుతున్నాయా? రాష్ట్రంలో సిజేరియన్ ప్రసవాల గణాంకాలు చూస్తే ఈ అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దేశంలోనే అత్యధికంగా రాష్ట్రంలో అన్ని ఆస్పత్రుల్లో కలిపి 62.2 శాతం ప్రసవాలు శస్త్రచికిత్స ద్వారానే జరుగుతుండటం, ప్రైవేటు ఆసుపత్రుల్లో ఈ రేటు ఏకంగా 83.9 శాతానికి చేరడం ఈ అనుమానాలను బలపరుస్తోంది. ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లిన ప్రతి 10 మంది గర్భిణుల్లో దాదాపు 8 మందికి కడుపు కోసి బిడ్డను బయటకు తీస్తుండటం విస్మయపరుస్తోంది. ఒకప్పుడు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలను ప్రోత్సహించి, సాధారణ కాన్పుల సంఖ్యను పెంచేందుకు కొంత మేర కృషి జరిగినా.. ఇప్పుడు పరిస్థితి మారుతోంది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవం - మిగతా3లో

మహాన్ న్యూస్

యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా పారిశ్రామికవేత్తలుగా ఎదిగి, మరికొందరికి ఉపాధి కల్పించాలి



మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక చీఫ్ ఎడిటర్ తెలంగాణ స్టేట్ హైదరాబాద్. ఎన్ఎస్ ఇండస్ట్రీస్ ప్రారంభోత్సవంలో గౌరవ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని పారిశ్రామికవేత్తలుగా ఎదగడంతో పాటు, మరికొందరికి ఉపాధి అవకాశాలు కల్పించాలని గౌరవ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం మంఖాల్ లో ఏర్పాటు చేసిన ఎన్ఎస్ ఇండస్ట్రీస్ పరిశ్రమను గౌరవ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఎన్ఎస్ ఇండస్ట్రీస్‌ను స్థాపించి పారిశ్రామికవేత్తలుగా నూతన ప్రయాణాన్ని ప్రారంభిస్తున్న యువకులు విశాల్, సాగర్‌లను అభినందించారు. ఉన్నత విద్యను అభ్యసించిన యువత ఉద్యోగాల కోసం ఇతరులపై ఆధారపడకుండా తమ కాళ్లపై తాము నిలబడాలనే సంకల్పంతో పరిశ్రమను స్థాపించడం అభినందనీయమన్నారు. తాము స్వయంగా పారిశ్రామికవేత్తలుగా ఎదగడంతో పాటు, ఇతరులకు కూడా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ముందుకు రావడం ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. యువ పారిశ్రామికవేత్తల ప్రోత్సాహానికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని, పరిశ్రమల స్థాపనకు అవసరమైన సహకారం అందిస్తుందని తెలిపారు. విశాల్, సాగర్ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి, రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించాలనుకునే యువతకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. వీరి విజయ ప్రయాణం మరెందరో యువతకు స్ఫూర్తినిస్తూ, స్వయం ఉపాధి, పారిశ్రామిక అభివృద్ధి దిశగా ప్రోత్సహిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. యువతలో ఉన్న నైపుణ్యం, ఆలోచనా శక్తి, సృజనాత్మకత సమాజ అభివృద్ధికి ఉపయోగపడాలని, వ్యక్తిగత అభివృద్ధితో పాటు సమాజానికి ప్రయోజనం చేకూర్చే కార్యక్రమాల్లో యువ పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీంద్ర రావు, సీపీఓ సౌమ్య, జీఎం ఇండస్ట్రీస్ శ్రీలక్ష్మి, పలు పారిశ్రామిక వేత్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి, రంగారెడ్డి జిల్లా గారిచే జారీ చేయనైనది.

ఐక్యతా సేవా సమితి ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలపై జోకర్ వేషంలో అవగాహన సదస్సు...

ఒక నిమిషం ఆలస్యమైనా పర్వాలేదు
కానీ ఒక నిండు జీవితాన్ని కాపాడండి...
అది మీ జీవిత మైనా కావచ్చు...

(మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక కుబీర్ మండల ప్రతినిధి). తేది: 15-11-2026. నిర్మల్ జిల్లా భైంసా పట్టణం శివాజీ చౌరస్తా వద్ద రోడ్డు ప్రమాదాలపై ఐక్యతా సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం జోకర్ వేషంలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సమితి సభ్యులు మాట్లాడుతూ స్నేహితుడు దూరమైనా అతని జ్ఞాపకం మాత్రం వీడలేదు. నెలరోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తమ ప్రాణ స్నేహితుడిని కోల్పోయారు ఈ ముగ్గురు యువకులు. ఆ స్నేహితుడు ఇక తిరిగి రాడని తెలిసినా, అతనితో గడిపిన జ్ఞాపకాలను మాత్రం మరిచిపోలేకపోతున్నారు. తమ స్నేహితుడిలా మరొకరి ప్రాణం రోడ్డు మీద పోకూడదనే ఆలోచనతో ఈరోజు స్వయంగా జోకర్ వేషాలు ధరించి రోడ్డుపైకి వచ్చారు. తమ ముఖాలను ముసుగులతో కప్పుకున్నారు. కానీ వారి మనసుల్లో ఉన్న బాధను దాచలేకపోయారు. తమ స్నేహితుడిని కోల్పోయిన బాధను గుండెల్లో దాచుకొని, మరొక కుటుంబానికి ఇలాంటి పరిస్థితి కలగకూడదని ప్రజల్లో రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. వాళ్లు ఈరోజు జోకర్ వేషంలో కనిపించవచ్చు... కానీ వాళ్లు చేస్తున్న పని మాత్రం ఎంతో గొప్పది. నాకోసం కాదు, నా కుటుంబం కోసం కాదు, ప్రతి కుటుంబం కోసం ఈ పోరాటం. ఈరోజు మన కుటుంబం సంతోషంగా, సురక్షితంగా ఉందని అనుకుంటున్నాం. కానీ రేపు ఏం జరుగుతుందో ఎవరికి తెలియదు. రేపు మన ఇంట్లోని తండ్రో, తల్లో, అన్ననో, తమ్ముడో, అక్కో, చెల్లెలో రోడ్డు



ప్రమాదానికి గురై రక్తపు మడుగులో ప్రాణాలతో పోరాడుతుంటే మనం అక్కడ లేకపోతే? అక్కడున్న మనుషులు కూడా మనలాగే ఆలోచించి మనకెందుకులే చస్తే చావని అని వెళ్ళిపోతే మన కుటుంబం పరిస్థితి ఏంటి? ఆరోజు మనం పడే బాధను మాటల్లో చెప్పగలమా? మ?

కార్నేలియా సొరబ్ జి గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్

కార్నిలియా సొరబ్ జి భారత దేశ తొలి మహిళా న్యాయవాది జననము 15 నవంబర్ 1866 రోజున జన్మించినారు మరణము, 6 జూలై 1954 భారత దేశంలో మొదటి మహిళా న్యాయవాది ఆమె అలహాబాద్ హైకోర్టులో న్యాయవాదిగా చేరినారు ఈమె ముంబై విశ్వవిద్యాలయం నుండి మొదటి మహిళా పట్టభద్రురాలు 1889 లో ఈమె ఆక్స్ఫర్డ్ విశ్వవిద్యాలయం నుండి న్యాయశాస్త్రం అభ్యసించిన ప్రథమరాలు ఈమె బ్రిటిష్ విశ్వవిద్యాలయాలలో చదివిన మొదటి మహిళగా కూడా చరిత్ర సృష్టించింది ఆ తర్వాత ఆమె భారతదేశం బ్రిటన్లలో న్యాయవాద శిక్షణ పొందిన మొట్టమొదటి మహిళా అయినారు 2012లో ఆమె ప్రతిమను లండన్ లోని లింకన్ ఇండ్లు అవిష్కరించినారు జననము 15 నవంబర్ రోజున నాసిక్ బొంబాయి ప్రెసి డెన్సియల్ బ్రిటిష్ ఇండియా మరణము, 6 జూలై 1954 రోజున వయసు 87 సంవత్సరములు మరణ స్థలము లండన్ యునైటెడ్ కింగ్డమ్ పూర్వ విద్యార్థి బొంబాయి విశ్వవిద్యాలయం సోమేర్విల్లి కళాశాల ఆక్స్ఫర్డ్ వృత్తి న్యాయవాది నవంబర్ 1966 రోజున నాసిక్ లో జన్మించిన కార్నేలియా 1892లో సివిల్ లా అధ్యయనం కోసం విదేశాలకు వెళ్లి 1894లో భారతదేశానికి తిరిగి వచ్చింది ఆ కాలంలో మహిళలు సమాజంలో బహిరంగంగా మాట్లాడడం గాని మహిళలకు వాదించే హక్కు గానీ లేదు కానీ కార్నేలియా కు ఆ విషయాలంటే అభివృద్ధి తన ప్రతిభ కారణంగా ఆమె మహిళలకు న్యాయ సలహాలు ఇవ్వడం ప్రారంభించింది మహిళలకు న్యాయవాద వృత్తిని ప్రారంభించాలని డిమాండ్ చేసింది చివరగా 1907 తరువాత కార్నెలియాకు బెంగాల్ బీహార్ ఒరిస్సా అస్సాం కోర్టులలో సహాయ మహిళా న్యాయవాది పదవి ఇవ్వబడింది 1924లో సుదీర్ఘ పోరాటం తర్వాత మహిళలను సమర్థించడానికి నిషేధించే చట్టం సడలించబడింది మహిళల కోసం ఈ న్యాయవాద వృత్తిని ప్రారంభించింది 1929లో కార్నేలియా హైకోర్టు సీనియర్ న్యాయవాదిగా పదవీ విరమణ చేసింది కానీ ఆ తరువాత మహిళలలో అటువంటి మేలుకొలుపులు వచ్చింది ఆమె న్యాయవాదాన్ని ఒక వృత్తిగా స్వీకరించడం ద్వారా తన గళాన్ని వ్యక్తపరచడం ప్రారంభించింది 1954లో లండన్ లో ఉన్నప్పుడు కార్నేలియా మరణించినప్పటికీ న్యాయవాది వంటి సంక్లిష్టమైన ప్రతిష్టాత్మక వృత్తిలో ఆమె పేరు ఇప్పటికీ మహిళలకు చిరస్థాయిగా మిగిలింది న్యాయవాద జీవితం 1894లో భారతదేశానికి తిరిగి వచ్చిన తర్వాత సొరబ్ జి బయటి పురుష ప్రపంచంతో కమ్యూనికేట్ చేయడానికి నిషేధించిన మహిళలైనా పర్దానాసిన్ల తరపున సామాజిక సలహా పనులలో పాల్గొన్నది అనేక సందర్భాలలో ఈ మహిళలు ఘననీయమైన ఆస్తిని కలిగి ఉన్నప్పటికీ దానిని రక్షించడానికి అవసరమైన న్యాయ నైపుణ్యాన్ని కలిగి ఉండరు కటియా వార్ ఇండోర్ రాజ్యాలలోని బ్రిటిష్ ఏజెంట్ల ముందు వృద్ధ శిల్లో తరపున వాదించడానికి సొరబ్జీకి ప్రత్యేక అనుమతి ఇవ్వబడింది కానీ ఆమె కోర్టులో వారిని సమర్థించలేకపోయింది ఎందుకంటే ఒక మహిళగా ఆమె భారత న్యాయ వ్యవస్థలో వృత్తిపరమైన 1897లో బొంబాయి విశ్వవిద్యాలయం నుండి పూర్తి చేసింది 1899లో ఆమె అలహాబాద్ హైకోర్టులో న్యాయవాద పరీక్షకు కూడా హాజరయింది ఆమె విజయం సాధించినప్పటికీ 1924లో మహిళలను ప్రాక్టీస్ చేయకుండా నిరోధించే చట్టం మార్చబడే వరకు ఆమెను న్యాయవాదిగా గుర్తించలేదు ప్రాంతీయ న్యాయస్థానాలలో మహిళలు బలహీన వరకూ ప్రాతినిధ్యం వహించడానికి ఒక మహిళ న్యాయ సలహాదారునికి అందించాలని 1902లో సొరబ్ జి భారత కార్యాలయానికి పిటిషన్ ఇచ్చింది 1904లో ఆమె బెంగాల్ హైకోర్టు మహిళా నాయకురాలిగా నియమించబడింది 1907 నాటికి



అటువంటి ప్రాతినిధ్యం అవసరం ఉన్నందున ఆమె బెంగాల్ బీహార్ ఒరిస్సా అస్సాం తాలూకాలలో పనిచేసింది తరువాత 20 సంవత్సరాలలో ఆమె కొన్నిసార్లు ఎటువంటి చార్జీ లేకుండా కూడా 600 మందికి పైగా మహిళలను అనాధల కొరకు చట్టపరమైన పోరాటాలు చేయడానికి సహాయం చేశారు ఆమె తరువాత ఆమె వాదించిన కేసుల గురించి ఆమె ఆత్మకథలు రాసుకుంది 1924లో భారత దేశంలో మహిళలకు న్యాయవృత్తి ప్రారంభించబడింది సొరబ్ జి కలకత్తాలో ప్రాక్టీస్ చేయడం ప్రారంభించింది ఏదేమైనా పురుష పక్షపాతం వివక్షత కారణంగా ఆమె కోర్టుకు హాజరు కావడం కంటే కేసులపై అభిప్రాయాలను రూపొందించడానికి పరిమితం చేయబడింది సొరబ్ జి 1929లో హైకోర్టు నుండి పదవి విరమణ చేసి లండన్ లో స్థిరపడింది శీతాకాలంలో భారతదేశాన్ని మనోహర్ హౌస్ వద్ద తన ఇంటిలో మరణించింది ఈ రోజు సొరబ్ జి గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గ భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసి ఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమ శక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు.



నందిగామ మండలం చెర్వుకొమ్ముపాలెం గ్రామం లో పార్టీ కార్యకర్త బాణావత్ కోటి నాయక్ గారి బావమరిది వివాహ వేడుకలో మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు పార్టీ నాయకుల తో కలసి పాల్గొని వధూవరులను ఆశీర్వదించి, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసారు..

నర్సాపూర్ మండల కేంద్రంలో ఘనంగా ఆది జాంబవంతుని పూజ కార్యక్రమం



మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేది : 15-11-2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్ల లక్ష్మణ్. నిర్వహించిన మాదిగ కుల సంఘం సభ్యులు... మూడుతరాల నుండి వారసత్వం గా వస్తున్న ఆనవాయితీని కొనసాగిస్తూ మైసమ్మ మరియు ఆది జాంబవంతుని కి పూజలు నిర్వహించడం జరిగింది. కార్యక్రమం లో కుల సంఘం సభ్యులు ముత్యం, నరేందర్, సుధాకర్, సుబ్బయ్య, గంగారాం, రాజు, గంగాధర్, లస్మన్న , నారాయణ, రాము లు పాల్గొన్నారు....

గుండె పోటు తో పారిశుధ్య కార్మికుడు దుర్మరణం...



(మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక ప్రతినిధి). తేది:15-11-2026. నిర్మల్ జిల్లా బాసర మండలానికి చెందిన పులోల రాజు (28) ఆదివారం తెల్లవారుజామున ఛాతిలో నొప్పి రావడం తో ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించాడని వైద్యులు నిర్ధారించారు. రాజు బాసర మేజర్ గ్రామ పంచాయతీ లో పారిశుధ్య కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్నారు. అందరి పట్ల ప్రమ, అనురాగాలతో ఉండేవారని, రాజు మరణ వార్తను జీర్ణించుకోలేక గ్రామస్తులు శోక సంద్రంలో మునిగారు.

సంకేపల్లిలో వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

– ముఖ్య అతిథిగా హాజరైన బిఆర్ఎస్ యువ నాయకులు పట్లోల్ల కార్తీక్ రెడ్డి



శంకర్పల్లి, నవంబర్ 15 మహాన్ న్యూస్ ప్రతినిధి శ్రీపాల్. శంకర్పల్లి మండలం సంకేపల్లి గ్రామంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగింది. సంకేపల్లి మాజీ సర్పంచ్ ఇంద్ర లక్ష్మణ్ ఆధ్వర్యంలో, వీరభద్ర గురుస్వామి సమక్షంలో ఈ మహా పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ యువ నాయకులు పట్లోల్ల కార్తీక్ రెడ్డి హాజరై, స్వామివారి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు, గురుస్వాములు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. భక్తుల శరణుఘోషతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో గోవర్ధన్ రెడ్డి, శశిధర్ రెడ్డి, శ్రీనివాస్,, మాధవరెడ్డి, శేఖర్ అయ్యప్ప మాలధారులు, గ్రామ పెద్దలు, యువకులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

మహాన్ న్యూస్

మా పద్మశాలి ముద్దుబిడ్డ కరీంనగర్ జిల్లా పోరాటాల ఖిల్లాలో పుట్టిన నా జాతి బిడ్డ నా నేత బిడ్డ నా చేనేత బిడ్డ ప్రస్తుతం టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీగా కొనసాగుతున్న ఎల్ రమణ అన్నగారితో నీ తమ్ముడు కర్నాటి మనోహర్

నా పద్మశాలి ముద్దుబిడ్డ కరీంనగర్ ముద్దుబిడ్డ జగిత్యాల జిల్లాలో జగమెరిగిన రాజకీయ నాయకుడు నా జాతి బిడ్డ నా నేత బిడ్డ నా చేనేత బిడ్డ మాజీ మంత్రివర్యులు మాజీ పార్లమెంటు సభ్యులు తెలుగుదేశం పార్టీలో నంబర్ , 2 గా ఎదిగిన నా అన్న ఎల్ రమణ అన్నగారికి అభినందనలతో నీ తమ్ముడు కర్నాటి మనోహర్ మహేశ్వరం నిన్ను అభిమానించే లక్షల మందిలో కోట్ల మందిలో ఒక్కనిగా కర్నాటి మనోహర్ మహేశ్వరం అని మీరు గుర్తించుకోవాలి మనోహర్ అంటేనే ఏటీఎం అంటే ఎనీ టైం మనోహర్ ఎనీ టైం అంటేనే ఎనీ టైం మనీ ఏటీఎం అంటేనే ఎనీ టైం మందు అనే నినాదంతో ముందుకు సాగుతున్న నీ తమ్ముడు నిన్ను అభిమానించి బీసీ నాయకుడు మహేశ్వరం నియోజకవర్గంలోని 50 వేల ఎకరాలలో భారత ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్న యువ ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారికి సుపరిచితునిగా మరియు భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షునిగా మరియు నా మండల నాయకుల ఆధ్వర్యంలో అఖిలపక్ష పార్టీ నాయకులు నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు అఖిలపక్ష నాయకులకు ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీ సిపిఐ పార్టీ సిపిఎం పార్టీ బిఎస్పి పార్టీ అన్ని పార్టీల నాయకులు నన్ను ఏకగ్రీవంగా భారత ఫ్యూచర్ సిటీకి జేఏసీ గౌరవ అధ్యక్షులుగా ఎన్నుకున్న ఆల్ పార్టీ నాయకులకు అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ మీ అందరి అభిమాన నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు కర్నాటి మనోహర్ మహేశ్వరం నా అన్నగారు ప్రస్తుతం టిఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్సీగా కొనసాగుతున్న మా పద్మశాలి ముద్దుబిడ్డ కు మా నేత బిడ్డకు మా చేనేత బిడ్డకు మా కరీంనగర్ బిడ్డకు మా జగిత్యాల బిడ్డకు జగమెరిగిన నాయకునిగా యావత్తు తెలంగాణ ప్రజానీకానికి సుపరిచితునిగా మా పద్మశాలి జాతిలో మా నేత జాతిలో మా చేనేత జాతిలో మా పద్మశాలి జాతిలో ఒక పద్మము వలె ఒక వజ్రము వలె వికసించిన మా కరీంనగర్ ముద్దుబిడ్డ మా జగిత్యాల ముద్దుబిడ్డ వీరు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ తరపున స్వర్గీయ నందమూరి తారక రామారావు గారికి అత్యంత సన్నిహితునిగా నా అన్నగారు కనిపించే దేవుడు స్వర్గీయ ఎన్.టి.రామారావు గారు వారి మరణ అనంతరం నా అల్లుడు విశ్వ నగర విజేత ముందుచూపు ముఖ్యమంత్రి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు గారు మిమ్ములను ఒక పార్లమెంటు సభ్యునిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చేనేత జౌళి శాఖ మంత్రిగా నియమించినందుకు తెలుగుదేశం పార్టీకి అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ అన్నగారు మీరు మా పద్మశాలి వంశంలో మా పద్మశాలి జాతిలో మా నేత జాతిలో మా చేనేత జాతిలో ప్రతి ఒక్కరికి చేయూతనిస్తూ నేత కార్మికులకు చేనేత కార్మికులకు వారు నేసిన నేతకు గిట్టుబాటు ధర కల్పించి మన జాతి బిడ్డలకు మన నేత బిడ్డలకు మీరు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చే కేంద్ర ప్రభుత్వం చే మన నేత కార్మికులకు మన చేనేత కార్మికులకు రావలసిన రాయితీలను తెగించి కొట్లాడి ఇటు రాష్ట్ర ప్రభుత్వం చే అటు కేంద్ర ప్రభుత్వం చే కొట్లాడి రెండు ప్రభుత్వాల చే సబ్సిడీలను అందరికీ అందిస్తూ అందరి దీవెనలు పొందుతున్న నా అన్న ఎమ్మెల్సీ ఎల్ రమణ అన్న గారికి మరొక్కసారి అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్



కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫీచర్టి జేఏసీ గౌరవాధ్యక్షుడు మరియు బీసీ ఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని యోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ కర్నాటి

కుబీర్ లో ఘనంగా బీర్సా ముండా జయంతి వేడుకలు...



(మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక కుబీర్ మండల ప్రతినిధి).తేది:15-11-2026. నిర్మల్ జిల్లా కుబీర్ మండల కేంద్రంలో గిరిజన స్వాతంత్ర్య సమర యోధుడు బీర్సా ముండా జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా బీర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గిరిజన సంప్రదాయ పద్ధతిలో నృత్యాలు, డప్పు వాయిద్యాలతో వేడుకలు ఉత్సాహంగా సాగాయి.నాయకులు మాట్లాడుతూ బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా గిరిజనులను ఏకం చేసి పోరాడిన మహీనీయుడు బీర్సా ముండా అని కొనియాడారు.

ఘనంగా గ్రామ దేవతలకు చలి బోనాలు...



(మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక ప్రతినిధి). తేది:15-11-2026. నిర్మల్ జిల్లా బాసర పుణ్యక్షేత్రంలో కార్తీక మాసం సందర్భంగా గ్రామ దేవతలకు చలి బోనాల వేడుకలు ఆదివారం అత్యంత భక్తి శ్రద్ధలతో జరిగాయి.గ్రామ దేవతలైన పోచమ్మ, మహాలక్ష్మి, ఐదు చేతుల పోచమ్మ, కొండయ్య దేవుడు,ఊరడవ్వ ఇతర దేవతల ఆలయాలను భక్తులు సందర్శించి నైవేద్యాలు సమర్పించారు.మహిళలు పెరుగన్నం,చలివిడి, వడపప్పు, నువ్వుల లడ్డు లతో బోనాలు ఎత్తుకుని, అమ్మ వార్లకు పసుపు కుంకుమ తో పూజలు చేసి గ్రామ ప్రజలు అందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ ,తమ మొక్కులను చెల్లించుకున్నారు.

నాథూరామ్ గాడ్సే గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

నాథూరామ్ గాడ్సే గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం పూర్తి పేరు నాథూరాం వినాయక్ గారిచే జననము 19 మే 19 రోజున జన్మించినాడు మరణము 15 నవంబర్ 1949 మహాత్మా గాంధీ హంతకుడు అతను మహారాష్ట్రకు చెందిన హిందూ జాతీయ వాది ఇతను 30 జనవరి 1948 రోజున న్యూఢిల్లీలోని బిర్లా హౌస్ లో జరిగిన బహుళ మత ప్రార్థన సమావేశంలో గాంధీని అతి సమీపము నుండి ఛాతిలో మూడుసార్లు కాల్చినాడు గాడ్సే తన గురువు హిందుత్వ అని హిందూ జాతీయ వాద భావజాలాన్ని రూపొందించిన వినాయక దామోదర్ సావర్కర్ రచనలను ప్రముఖంగా ప్రాచుర్యంలోకి తెచ్చినాడు గాడ్సే హిందుత్వ రాజకీయ పార్టీ అయినా హిందూ మహాసభలో మరియు కుడి పారా మిలటరీ సమస్త రాష్ట్రీయ స్వయంసేవ సంఘం ఆర్ఎస్ఎస్ సభ్యుడు పుట్టింది రామచంద్రనాయక్ గాడ్సే 19 మే 19 రోజున బారామతి బొంబాయి ప్రెసి డటటన్సీ బ్రిటిష్ ఇండియా ప్రస్తుతం మహారాష్ట్ర భారతదేశం మరణము 15 నవంబర్ 1949 రోజున వయసు 39 సంవత్సరములు మరణస్థలం అంబాల సెంట్రల్ జైలు తూర్పు పంజా భారతదేశం ప్రస్తుత హర్యానా భారతదేశం మరణానికి కారణం ఉరిశిక్ష ద్వారా మరణం సంస్థలు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ హిందూ మహాసభ దీనికి ప్రసిద్ధి చెందింది మహాత్మా గాంధీ హత్య స్థితి అమలు చేయబడింది నమ్మకం హత్య జరిమానా మరణం బాధితులు మహాత్మా గాంధీ తేదీ 30 జనవరి 1948 ఆయుధం 1934 సెమీ ఆటోమేటిక్ పిస్తాల్ రచన వృత్తి బంధువులు గోపాల్ గాడ్సే సోదరుడు గుర్తించినది పని నేను గాంధీని ఎందుకు చంపాను 1948 మూడవ విజయవంతమైన ప్రయత్నానికి ముందు 1944లో మహాత్మా గాంధీని హత్య చేయడానికి గాడ్సే రెండు విఫల ప్రయత్నాలు చేసినాడు ప్రార్థన సమావేశంలో జరిగిన ప్రాణాంతకమైన కాల్పుల వల్ల మహాత్మా గాంధీ పడిపోయిన వెంటనే హాజరైన జనం దిబ్భాంతిలో ఉన్నప్పుడు ఢిల్లీలోని కొత్త అమెరికన్ రాయబార కార్యాలయంలో వైస్ క్యాన్సిల్గా ఉన్న మరియు అక్కడ హాజరైన హెర్బర్ట్ రైనర్ జూనియర్ గాడ్సేను పట్టుకొని అదుపులోకి తీసుకున్నారు చివరికి గాడ్సేను పోలీసులు తీసుకెళ్లారు గార్సే నారాయణ ఆపితే మరియు మరో ఆరుగురితో కలిసి ఈ హత్యకు కుట్రపల్లి నారు 1947 నాటి భారత దేశ విభజన సమయంలో గాంధీ భారతీయ ముస్లింల రాజకీయ డిమాండ్లకు అనుకూలంగా వ్యవహరించి నారని గాడ్సే ఆరోపించినాడు ఒక సంవత్సరానికి పైగా సాగిన విచారణ అనంతరం 8 నవంబర్ 1949 రోజున గాడ్సే కు మరణశిక్ష విధించినారు గాంధీ ఇద్దరు కుమారులు మణినాలు గాంధీ మరియు రాందాస్ గాంధీ క్షమాభిక్ష కోసం విజ్ఞప్తి చేసినప్పటికీ భారత దేశ ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ ఉప ప్రధానమంత్రి వల్లభాయ్ పటేల్ మరియు గవర్నర్ జనరల్ చక్రవర్తి రాజగోపాల చారి



నాథూరామ్ గాడ్సే

నాథూరామ్ గాడ్సే మహాత్మా గాంధీని హత్య చేయుట కొరకు ట్రయల్ వద్ద చిత్రం

వాటిని తిరస్కరించినాడు మరియు 15 నవంబర్ 1945 న అంబాల సెంట్రల్ జైల్లో గాడ్సేను ఉరితీసినారు మహాత్మా గాంధీ హత్య 1944 మేలు గాడ్సే కత్తితో గాంధీని హత్య చేయడానికి ప్రయత్నించినాడు అతను 15 నుండి 20 మంది యువకుల బృందానికి నాయకత్వం వహించినాడు వారు పంచగనలో ప్రార్థన సమావేశం జరుగుతున్నప్పుడు గాంధీ పైకి దూసుకెళ్లాడు ప్రజల గుంపులు గాడ్సే మరియు అతని బృందాన్ని గాంధీ పై దాడి చేయకుండా నిరోధించినారు క్రిమినల్ అభియోగాలు మోపడానికి నిరాకరించిన గాంధీ సొంత విధానం కారణంగా అతను విడుదలయ్యాడు 1944 సెప్టెంబర్ లో సేవాగ్రం నుండి ముంబైకి గాంధీ ప్రయాణాన్ని అడ్డుకోవడానికి గాడ్సే మళ్లీ మరో బృందానికి నాయకత్వం వహించినాడు ఈసారి గాడ్సే ఒక కత్తితో అరెస్టు చేయబడ్డాడు మరియు అతను గాంధీని చంపుతానని బెదిరింపులు చేసినాడు క్రిమినల్ అభియోగాలు మోపకూడదని గాంధీ విధానం కారణంగా అతను మళ్లీ విడుదలయ్యాడు 30 జనవరి 1948 రోజున సాయంత్రం ఐదు గంటల ఐదు నిమిషాలకు గాంధీ న్యూఢిల్లీలోని బిర్లా హౌస్ అనే భవనం వెనుక ఉన్న ఒక ఎత్తైన పచ్చిక బయలుదే ప్రార్థన సమావేశానికి వెళుతుండగా ఆయన వేదికపై వైపు వెళ్లే మార్గానికి ఇరువైపులా ఉన్న గుంపు నుండి గాడ్సే బయటకు వచ్చినాడు అతను గాంధీ ఛాతిలోకి మూడు బుల్లెట్లు కాల్చినాడు గాంధీ వెంటనే కుప్పకూలిపోయాడు దీంతో అక్కడ ఉన్న జనం దిగ్భ్రాంతికి గురయ్యారు ఢిల్లీలోని కొత్త అమెరికన్ రాయబార కార్యాలయంలో 32 ఏళ్ల వైస్ కాన్సిల్ అయిన హెర్బర్ట్ రైనర్ జూనియర్ ముందుకు దూకిన మొదటి వ్యక్తి అతను గాడ్సేను భుజాల నుండి పట్టుకుని కొంతమంది సైనిక సిబ్బంది చేతుల్లోకి తిప్పినాడు వారు అతని ఆయుధాన్ని లాక్కున్నారు సైన్యం మరియు పోలీసులు అతన్ని తీసుకువెళ్లే వరకు రైనర్ ఫూట్ సేను మెడ మరియు భుజాల నుండి పట్టుకున్నాడు తాను అతడిని పట్టుకోవడానికి ముందు క్షణాల్లో గాడ్సే తన ప్రాణాలికను ఎంత సులభంగా అమలు చేశాడో చూసి కొంచెం ఆశ్చర్యపోయినట్లు కనిపించాడని రైనా తెలిపినాడు తరువాత నిషేధించినాడు గాంధీని బిర్లా హౌస్ లోని ఆయన గదికి తిరిగి తీసుకువెళ్లారు అక్కడ ఆయన ఆ తర్వాత కొద్ది సేపటికి మరణించినాడు విచారణ మరియు అమలు సిమ్లా లోని పీటర్ హౌసులో ఉన్న పంజాబ్ హైకోర్టులో గాడ్సేపై విచారణ జరిగింది 1949 నవంబర్ 8వ తేదీన అతనికి మరణ శిక్ష విధించినారు గాంధీ ఇద్దరు కుమారులు మనిలాల్ గాంధీ మరియు రాందాస్ గాంధీ శిక్షను తగ్గించమని విజ్ఞప్తి చేసినప్పటికీ భారత ప్రధానమంత్రి జవాన్ నెహ్రూ ఉప ప్రధానమంత్రి వల్లభాయ్ పటేల్ మరియు గవర్నర్ జనరల్ చక్రవర్తి రాజగోపాల్ చారి వాటిని తిరస్కరించినారు 15 నవంబర్ 1949 రోజున అంబాల సెంట్రల్ జైల్లో గాడ్సేను ఉరితీసినారు ఈరోజు గాడ్సే గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బిసి ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరి వాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని యోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

ఆదిలాబాద్ రిమ్స్ డైరెక్టర్ బదిలీ...



(మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక ప్రతినిధి). తేది: 15-11-2026. ఆదిలాబాద్ జిల్లా రిమ్స్ జనరల్ ఆసుపత్రిలో వరుస సంఘటనల నేపథ్యంలో రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జై సింగ్ పై వేటు పడింది.ఆయనను నాగర్ కర్నూల్ మెడికల్ కాలేజీ ఇంచార్జీ డైరెక్టర్ గా నియమిస్తూ ప్రిన్సిపాల్ సెక్రటరీ డా. క్రిష్టియాన ఉత్తర్వులు జారీ చేశారు.ఆయన స్థానంలో సంగారెడ్డి ప్రభుత్వ వైద్య కళాశాల ప్లాస్టిక్ సర్జరీ ప్రొఫెసర్.డా.బలిరామ్ చిట్టెను నియమించారు.రిమ్స్ ఇంచార్జీ సూపరింటెండెంట్ గా డా.వెంకట్ లకావత్ నియమితులయ్యారు.

ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమ గౌరవ అతిథి న్యాయవాది శ్రీ కొలను హనుమంత రెడ్డి..

బాలల దినోత్సవం సందర్భంగా.



మహాను న్యూస్ నవంబర్ 14 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్. కుత్బుల్లాపూర్;.. శ్రీ ఎస్ పి ఆరు గ్లోబల్ స్కూల్లో బాలల దినోత్సవం ను పురస్కరించుకొని టిపిసిసి అధికార ప్రతినిధి సొంటి రెడ్డి పున్నారెడ్డి గారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమము గౌరవ అతిథిగా కుత్బుల్లాపూర్ ఇన్చార్జి శ్రీ కొలను హనుమంత రెడ్డి విచ్చేసి విద్యార్థులను ప్రోత్సహించారు ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల ఆహార పదార్థాలను తయారుచేసి ప్రదర్శించడం విశేషం. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, వ్యాపార నైపుణ్యాలను పెంపొందిస్తాయని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డేగల సతీష్ పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని పిల్లల ప్రతిభకు ప్రోత్సాహం వారి భవిష్యత్తుకు బంగారు బాట సాగాలని ఆకాంక్షించారు

శ్రీ అయ్యప్ప స్వామి మహాపడి పూజ మహోత్సవఆహ్వానము

నవంబర్ 15. ఎం.నవీన్ మహాన్ న్యూస్ ప్రతినిధి.9966132767. శ్రీ శ్రీ శ్రీ మన్యశ్రీ అరుణ్ గురుస్వామి గారి ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్ప స్వామి మహాపడి పూజ గౌరవ ఎమ్మెల్సీ శ్రీ శంబిపూర్ రాజు కన్నే స్వామి గారి ఆధ్వర్యంలో నిర్వహించే అయ్యప్ప స్వామి మహాపడి పూజ కార్యక్రమానికి జిన్నారం మున్సిపాలిటీ పరిధిలో ని మంగంపేట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జిన్నారం వెంకటేష్ గౌడ్ కన్నే స్వామి గారి ఆధ్వర్యంలో మంగంపేట గ్రామంలోని రామాలయం లో అయ్యప్ప స్వాములకు ఆహ్వాన పత్రికలు అందచేసిన కన్నే స్వామి వెంకన్న గారు ఈ యొక్క కార్యక్రమంలో జిన్నారం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నాయకోటి రాజేష్ గారు మంగంపేట గ్రామ మాజీ సర్పంచ్ నరేందర్ గారు ఉప సర్పంచ్ నక్క నాగరాజు గారు పార్టీ సీనియర్ నాయకులు మాచబోయిన శ్రీశైలం కత్తుల నవీన్ కుమార్ నాయకోటి లక్ష్మీనారాయణ కుమ్మరి ప్రభాకర్ ఎల్లగారి కృష్ణ మాచబోయిన శ్రీకాంత్ కుమ్మరి నరేష్ పంబల బాలకృష్ణ నక్క సందీప్ నక్క రంజిత్ ముస్తఫా తదితరులు పాల్గొన్నారు



చిత్రపటంలో కూన శ్రీశైలం గౌడ్, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.



మహాను న్యూస్ నవంబర్ 14 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం;... ఈరోజు శ్రీ మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీశైలం గౌడ్ నివాసానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే శ్రీ ప్రకాష్ గౌడ్ విచ్చేసి వివాహ పత్రికను అందజేశారు(కుమారుడి వివాహ పత్రిక) కుటుంబ సమేతంగా రావలసిందిగా ఆహ్వానాన్ని పల్లి కారు... అదేవిధంగా గాజుల రామారావు లో జరిగే అయ్యప్ప స్వామి మహా పూజ కార్యక్రమానికి రావలసిందిగా అయ్యప్ప స్వాముల పత్రికలను భక్తులు అందజేశారు.

మహాన్ న్యూస్

వినోబా భావే వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

ఆచార్య వినోబా భావేగా పేరుపొందిన వినాయక్ నరహరి బావే జనన‌ము 11 సెప్టెంబర్ 1895 రోజున మరణము 15 నవంబర్ 1982 రోజున స్వాతంత్ర సమరయోధుడు గాంధీ వాది మహాత్మా గాంధీకి ఆధ్యాత్మిక వారసుడు జనన‌ము 15 నవంబర్ 1895 రోజున మహారాష్ట్ర భారతదేశం లో జన్మించినాడు మరణము 15 నవంబర్ 1982 వయసు 87 సంవత్సరములు వృత్తి స్వాతంత్ర సమరయోధుడు గాంధేయవాది జనన‌ము వినోబా మహారాష్ట్రలోని గగుదేలు 11న సెప్టెంబర్ 1895 రోజున ఒక సాంప్రదాయ చిత్ పవన్ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించినాడు బాల్యములు ఈయన భగవద్గీత చదివే స్ఫూర్తి పొందినాడు ఈయన మహాత్మా గాంధీతో పాటు భారత స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేసిన పోరాటానికి గాను 1932లో జైలు కి వెళ్ళాడు జైల్లో సహా ఖైదీలకు తన మాతృభాషపై మరాఠీలో భగవద్గీత పై కొన్ని ఉపన్యాసాలు ఇచ్చినాడు అత్యంత స్ఫూర్తిదాయకమైన ఈ ఉపన్యాసాలే ఆ తరువాత టాక్స్ ఆన్ ది గీత అన్న పుస్తకముగా వెలుపడ్డాయి శ్రీ పుస్తకం దేశ విదేశాల్లో అనేక భాషల్లోకి అనువదించబడింది వినోబా ఈ ఉపన్యాసాలకు ప్రేరణ మానవాతీతమైనది తన ఇతర రచనలు సమసిపోయిన ఈ ఉపన్యాసాల ప్రభావం మాత్రం ఎప్పటికీ ఉండిపోతుందని నమ్మినాడు సంఘసంస్కర్త భారతదేశంలోని పల్లెల్లో జీవించే సగటు జీవి అనుభవించే కష్టాలకు సమస్యలను అన్వేషించడంలో చాలా కృషిని చలిపాడు కొన్నింటికి ఆధ్యాత్మిక ధోరణి సమంజసం అని కూడా భావించినాడు ఈ ధోరణి క్రమేనా సర్వోదయ ఉద్యమానికి దారితీసింది కం చెందిన మరొక మహత్తర కార్యక్రమం భూదాన ఉద్యమం నూతన తరహాలో నడిచిన ఈ భూదానోద్యమ ప్రచారంలో భాగంగా దేశం నలుమూలల పాదయాత్ర చేసినాడు ప్రతి భూ బకామందుని వ్యక్తిగతంగా తనను కొడుకుగా భావించి కొంతైనా భూమిని ఇవ్వాలని ప్రార్థించినాడు అలా సేకరించిన భూమిని పేదలకు దానం ద్వారా పంచి పెట్టినాడు అహింస ప్రేమలను మేలు వహించిన విధానం ఆయన తత్వం వినోబా అంటే వెంటనే స్మరించి అంశం గుహత్య విధాన నిర్మూలనం వినోబా తన జీవిత చరమాంకం మహారాష్ట్రలోని సునావులు నిర్మించుకున్న ఆశ్రమ వాతావరణంలో గడిపినాడు ఇందిరా గాంధీ విధించిన అత్యవసర పరిస్థితిని సమర్థించిన వారిలో వినోబా ఒకరు కావడం ఆ కాలాన్ని అనుషాసనపర్వంగా అభివర్ణించింది క్రమశిక్షణకు సరియైన సమయం అని వ్యాఖ్యానించినాడు విద్యుత్తు ఉన్నచోట వివాదం అసూయలు జనిస్తాయి తర్కం లేని అతి గాంధీ వాదం వినోవాది అని ప్రముఖ సాహిత్యవేత వి.ఎస్ నేపాల్ విమర్శించినాడు కానీ భారతీయ ఆర్థిక రాజకీయ విధానంతో భూస్వామ్యం పొందిన నైపాల్ నుంచి ఇటువంటి విమర్శలు రావడం చాలా విడ్డూరం అని ప్రతి విమర్శలు కూడా వచ్చినాయి భూదాన ఉద్యమం ప్రారంభం 18 ఏప్రిల్ 1951 రోజున యాదాద్రి భువనగిరి జిల్లాలోని వినుబాబావి పోచంపల్లి మండలంలో ప్రవేశించినాడు మొట్టమొదటిసారి భూదానోద్యమం ఇక్కడ నుండే ప్రారంభించబడింది అందుకే దీనికి భూదాన్ పోచంపల్లి అని పిలుస్తారు యాదాద్రి భువనగిరి జిల్లాలో పోచంపల్లిలోని మొదటిసారి వినోబాభావే ప్రవేశించినప్పుడు అతని గ్రామస్తులు స్వాగతించినారు కొంతకాలం పోచంపల్లి లో ఉన్నాడు ఆయన అక్కడ 75% కంటే ఎక్కువ మంది భూమిలేని పేద గ్రామస్తులు ఉన్నారని తెలుసుకున్నాడు గ్రామస్తులు అతన్ని కలవడానికి వచ్చి 80 ఎకరాల సగం తడి భూములు ఇంకో సగం పొడి భూములు భూమికావాలని అడిగినాడు అప్పుడు వినోబా భావి అందరు గ్రామస్తులకు ప్రభుత్వమే ఎందుకు సహాయం చేయాలి భూస్వామ్యను తోటి పేదలకు సహాయ పడవచ్చు కదా అని అన్నారు అప్పుడు వెంటనే వెన్నెల రామచంద్రారెడ్డి అనే ఒక భూస్వామిని నేను పేదలకు 100 ఎకరాలు భూమి ఇస్తాను భూ సమస్యను పరిష్కరించే సామర్థ్యం ఈ ఉద్యమానికి ఉందని వినోబాభావే అనుకున్నాడు అక్కడ ఆ విధంగా మొదలైంది ప్రతిభకు పురస్కారాలు 1958లో వినోబా సామాజిక నాయకత్వంపై రామన్ మెగసేసే పురస్కారం మొట్టమొదటి స్వీయకర్త వినోవా కావడం భారతదేశానికి దక్కిన గౌరవం 1983లో భారతరత్న అభివృద్ధిని వినోబా మరణ అనంతరం వెంటనే బహకరించినారు వినోబా భావాలు విప్లవాలకు ఆధ్యాత్మిక భావాలే మూలం మానవుల హృదయాలని మనసులని ఏకీకృతం చేయడానికి నా కార్యక్రమం పై దృష్టి పెట్టడం జరిగింది ప్రశాంతత అనేది మానసికం ఆధ్యాత్మికం ఈ ధోరణలోంచి మానవుల వ్యక్తిగత జీవితాల్లో ప్రవేశిస్తాయి ప్రపంచ గమనం వీటిపైనే ఆధారపడింది జై జగత్ విశ్వాసానికి విజయం బీద ప్రజల హృదయాలను సుసంపన్నంగానూ సంపన్న ప్రజల హృదయాలను బీదతనంతోనూ భగవంతుడు సృష్టించడం విడ్డూరం ఆశ్చర్యకరం ప్రజాశక్తి ప్రజా బలం సంకల్పంగా సాధించాడు హింసాయుత బలవంతపు అధికారిక రాజ్యపాలన ఆహ్వానించదగ్గరి కాదు ఏ దేశమైనా సైన్యం యుద్ధ సామాగ్రిఫలంతో కాక నైతిక బలంతో సమర్థించుకోవాలి పాతబడిన యుద్ధ సామాగ్రితో కొత్త యుద్ధాలు చేయగలగడం అసాధ్యం ప్రభుత్వాల తప్పిదాలపై విమర్శించవలసిన పని నాకు లేదు మంచి పనులని అనుకున్న వాటిపై నా విమర్శ ఉంటుంది విప్లవ వాదాన్ని ప్రభుత్వమే ప్రచారం చేస్తుంది అన్న



భావం భావన ఎన్నటికీ రానీయకూడదు అహింస విధానాలపై నిదాన ధోరణి అవలంబించకూడదు అహింస మార్గం ద్వారా అనుకున్న లక్ష్యాలను సాధించాలంటే కాలయాపన జపం శత్రువులు అని అనుకోవాలి పట్టు ఎంత మాత్రం సడలకూడదు మెదకదనం పసలేని ప్రభావం లేని అహింస విధానాలను అవలంబించి అందువలన ప్రస్తుత స్తబ్ధత కొనసాగే ప్రమాదంతో పాటు మెరుగుదల అభివృద్ధి చతిగలబడతాయి చివరకు పరాజయం నిరాశ తప్పదు సమాజసేవ అహింస మార్గం గోరక్షణ ఆధ్యాత్మికత ధోరణి కుష్ట వ్యాధిగ్రస్తులకు సహాయ సహకారాలు భూదానోద్యమం ఇలా ఎన్నో సేవలను అందించిన వినోబాభావే వివాదం లేని పరమాచార్యులు భారతదేశానికి ప్రధాన చార్యులు ఒకరు అని ఖచ్చితంగా చెప్పవచ్చు మరణము ఆచార్య వినోబాభావే 15 నవంబర్ 1982 రోజున చివరి రోజుల్లో ఆహార మీరు తీసుకోవడానికి నిరాకరించి సల్లేఖనంగా భావించగా కీర్తిశేషులు అయినాడు ఈరోజు వినోబాభావే గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారతదేశ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరి వాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

మా పద్మశాలి ముద్దుబిడ్డ మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాలు జ్యోతి లక్ష్మణ్ గారిని జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ మహిళా అధ్యక్షురాలిగా నియమించిన సందర్భంగా అభినందనలు తెలుపుతూ మీ కర్నాటి



మా పద్మశాలి ముద్దుబిడ్డ మహిళా నాయకురాలు మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాలు జ్యోతి లక్ష్మణ్ గారిని జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ మహిళా అధ్యక్షురాలుగా నియమించినందుకు మరియు జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులుగా గతంలో గాజంగి నందయ్య పద్మశాలి గారిని నియమించినందుకు అభినందనలు తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వానికి మరియు తెలంగాణ యువ ముఖ్యమంత్రివర్యులు మా ప్రాంతవాసి నాకు సుపరిచితులు నల్లమల్ల పులిబిడ్డ నిన్ను మరువదు మా పద్మశాలి బిడ్డ ఆ నీ నినాదంతో ముందుకు నడిపిస్తున్న మా జాతిని యువ ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారికి నా పద్మశాలి సమాజం తరపున నా నేత సమాజం తరపున నా చేనేత సమాజం తరపున చేయూతనిస్తున్నందుకు ముఖ్యమంత్రి గారికి అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ గత పది సంవత్సరముల నుండి తెలంగాణ రాష్ట్రంలో ఏలుబడిన నాయకులు కనీసం పద్మశాలి అని సంబోధించడానికి ఇష్టపడని నాయకులు అని చెప్పడానికి బాదిస్తున్నాను మరియు ప్రస్తుతం మా ప్రాంతవాసి మా పాలమూరు ముద్దుబిడ్డ మా నల్ల మల్ల పులిబిడ్డ రేవంత్ రెడ్డి గారికి అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ మీరు మా పద్మశాలి సమాజానికి మా నేత సమాజానికి మా చేనేత సమాజానికి చేయూతనిస్తూ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో మూడు జిల్లాలకు డిసిసి అధ్యక్షులుగా నియమించినందుకు అలాగే రెండు కార్పొరేషన్ చైర్ పర్సన్లుగా నియమించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి యువ ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారికి అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం భారత ఫీచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు ఆల్ ఇండియా రివర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

నవంబర్ 15. ఎం.నవీన్ మహాన్ న్యూస్ ప్రతినిధి. 9966132767.

??వాట్సప్, టెలిగ్రామ్ వాడుతున్నారా....?

ఇక సిమ్ కార్డు తప్పనిసరి



??సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లకు చెక్ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.??వాట్సప్, టెలిగ్రామ్ వంటి మెసేజింగ్ యాప్‌లు ఫోన్‌లో రిజిస్టర్డ్ సిమ్ కార్డు ఉంటేనే పనిచేసేలా సిమ్ బైండింగ్ నిబంధనలు తప్పనిసరి చేసింది. ??విదేశాల నుంచి భారతీయ మొబైల్ నంబర్ల దుర్వినియోగాన్ని అరికట్టడమే ఈ నిబంధనల ప్రధాన లక్ష్యం.....

నాటుకోడిని తలదన్నే నల్లకోడి.. షుగర్ ఉన్నవారికి వరం.. కేజీ ధరతో 2 కేజీలు మేక మాంసం?

నవంబర్ 15. ఏం. నవీన్ మహాన్ న్యూస్ ప్రతినిధి.9966132767. కడక్‌నాథ్ కోడి, సాధారణంగా నల్లకోడి అని పిలిచే ఈ ప్రత్యేక జాతి కోడి మాంసం అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. ఇది రుచిలో దేశీ కోడి కంటే చాలా మంచిది, ఇంకా చూడటానికి కొంచెం నల్లగా కనిపించినా దాని పోషక విలువలు చాలా ఎక్కువని నిపుణులు చెబుతున్నారు.ఈ కోడి మాంసం బీపీ, షుగర్ వంటి అనేక వ్యాధులను నియంత్రించడంలో సహాయపడుతుందని చెబుతున్నారు.కడక్‌నాథ్ కోడి తన ప్రత్యేక రుచి, అపారమైన ఆరోగ్య ప్రయోజనాలతో ఇటీవల చాలా ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఇప్పుడు కనిపించడానికి నల్లగా ఉన్నప్పటికీ, దాని రుచి అద్భుతంగా ఉంటుందని డైటీషియన్లు చెబుతున్నారు. ఈ అరుదైన అడవి జాతి కోళ్లను మధ్యప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల నుండి ప్రత్యేకంగా తీసుకువచ్చి పెంచి విక్రయిస్తుంటారు. కరోనా సమయంలో కూడా దీని ప్రాముఖ్యత మరింత పెరిగింది. ఈ కడక్‌నాథ్ కోడి మాంసం అనేక ఆరోగ్య సమస్యల నివారణలో హెల్ప్ చేస్తుంది. బీపీ, షుగర్ వంటి వ్యాధులతో బాధపడే వారికి ఇది ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని చెబుతున్నారు. ఇది నరాల బలహీనతను తగ్గించడంలో సహాయపడుతుంది. ముఖ్యమైన విషయం ఏమిటంటే, దీనిలో కొలెస్ట్రాల్ తక్కువగా ఉంటుంది. ఇతర కోళ్లతో పోలిస్తే ఇది చాలా తక్కువ అని నిపుణులు అంటున్నారు.కడక్‌నాథ్ మాంసంలో ప్రోటీన్ సమృద్ధిగా ఉంటుంది. ఇది కండరాల పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. ఇతర కోడి జాతులతో పోలిస్తే తక్కువ కొవ్వు ఉండటం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి ఇది మంచి ఎంపిక. ఇంకా దీనిలోని యాంటీఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడి నుండి రక్షిస్తాయి. ఇంకా రోగనిరోధక శక్తిని కూడా పెంచుతాయి. యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు, మేలు చేసే ఫ్యాటీ యాసిడ్స్ శరీరానికి శక్తిని అందించి అనారోగ్య సమస్యలను తగ్గిస్తాయని నిపుణులు



చెబుతున్నారు.కడక్‌నాథ్ కోడిని సాధారణ చికెన్ మాదిరిగానే వండుకోవచ్చు, అయితే నాటుకోడి వంటకాల్లాగే దీనిని రెడీ చేయాలి. ధర కొంచెం ఎక్కువగా ఉన్నప్పటికీ, దీని వలన లభించే ఆరోగ్య ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని వినియోగదారులు దీనిని ఎంతగానో ఇష్టపడతారు. కేజీ కడక్‌నాథ్ కోడి మాంసం రూ 1200 నుంచి రూ 1500 రూపాయల వరకు ఉంటుందని అంటున్నారు.

వారంలో రూ.5,950 తగ్గిన బంగారం ధర



నవంబర్ 15. ఎం.నవీన్ మహాన్ న్యూస్ ప్రతినిధి. 9966132767. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో ఈ వారం బంగారం, వెండి ధరలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.5,950 తగ్గి రూ.1,37,620కి చేరింది. అటు 22 క్యారెట్ల బంగారం ధర రూ.5,450 తగ్గి రూ.1,26,150 వద్ద కొనసాగుతోంది. అదేవిధంగా, కిలో వెండి ధర రూ.10,000 తగ్గి రూ.1,95,000 పలుకుతోంది. ప్రాంతాన్ని బట్టి ధరల్లో స్వల్ప మార్పులు ఉండవచ్చు. ఈ ధరల తగ్గుదల కొనుగోలుదారులకు కొంత ఉపశమనాన్ని ఇచ్చింది....

శెట్టి బలిజ కులస్తుల ఆత్మీయ సమ్మేళనలకు గౌరవ అతిథిగా పాల్గొన్న శ్రీ కూన శ్రీశైలం గౌడ్.

మహా న్ న్యూస్ నవంబర్ 15 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్. కుత్బుల్లాపూర్ నియోజక వర్గ శెట్టి బలిజ కులస్తుల ఆధ్వర్యంలో కార్తీక వనభోజనం మహోత్సవం షాపూర్ నగర్ లోని హెచ్ఎంటి కాలనీలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోని హరిహర కళాభవన్లో అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరము ఇంతటి భారీ స్థాయిలో కార్తీక వనభోజనం మహోత్సవాన్ని నిర్వహిస్తూ కులస్తులందరినీ ఒకే వేదికపైకి తీసుకురావడం అభినందనీయమన్నారు కులాలు వేరైనా మనుషులుగా మనమంతా ఒకటేనని పరస్పర ప్రేమాభిమానాలు సోదర భావం ఐక్యమత్యంతో కలసి మెలసి జీవించాలని ఆకాంక్షించారు నా యొక్క సహకారం ఎప్పటికి ఉంటుందని తెలుపుతూ సమాజాభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు అవుతూ ఐక్యత భావంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో శెట్టిబలిజ సంఘం నాయకులు గుబ్బల రమణ శ్రీనివాస్ సత్యనారాయణ సింహాచలం సుబ్రహ్మణ్యం వీర్ శెట్టి సాగర్ తదితరులతోపాటు పెద్ద సంఖ్యలో శెట్టి బలిజ కులస్తులు పాల్గొన్నారు.



EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551

మహాన్ న్యూస్

బిర్సా ముండా గారి జయంతి సందర్భంగా

అభినందనలు మరియు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్

బిర్సా ముండా భారతీయ గిరిజన స్వాతంత్ర సమరయోధుడు గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళు లర్పిస్తూ శ్రద్ధాంజలి సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 15 నవంబర్ 1875 రోజున మరణము, 9 జూన్ 1900 రోజున ముండా తెగకు చెందిన భారతీయ ఆదివాసి స్వాతంత్ర సమరయోధులు జానపద నాయకుడు 19వ శతాబ్దం చివరలో బ్రిటిష్ రాజ్ సమయంలో బెంగాల్ ప్రెసి డటటన్సి ప్రస్తుతం ఝార్ఖండ్లో వెలిసిన తెగ మతన్ ఉద్యమానికి ఆయన నాయకత్వం వహించినాడు దీనివల్ల భారత స్వాతంత్ర ఉద్యమం చరిత్రలో ఆయన ముఖ్యమైన వ్యక్తిగా మారినాడు ఈ తిరుగుబాటు ప్రధానంగా కుంటి తమరు సర్వదా బండుగాముల ముండా బెల్టులో కేంద్రీకృతమైంది జన్మము 15 నవంబర్ 1875 రోజున పులిహాతు రాంచి జిల్లా బెంగాల్ ప్రెసి డటటన్సి ప్రస్తుతం కుంటి జిల్లా జార్ఖండ్ రాష్ట్రం భారతదేశ మరణము, 9 జూన్ 1900 రోజున వయసు 24 సంవత్సరములు రాంచీ బెంగాల్ ప్రెసిడెంట్షియల్ ప్రస్తుతం ఝార్ఖండ్ రాష్ట్రం ఉద్యమం భారత స్వాతంత్ర ఉద్యమం తల్లిదండ్రులు సుగుణ ముండ తండ్రి కర్మిహాతు తల్లి బీర్సా ముండా సల్గాలో తన గురువు జైపాల్ నాగ్ మార్గదర్శకత్వంలో విద్యను పొందినాడు తరువాత బీర్సా జర్మన్ మిషిన్ స్కూల్లో చేరడానికి క్రైస్తవ మతంలోకి మారినాడు పాఠశాల మానేసిన తర్వాత బీర్సా ముండా బీర్ సాహిత్ అని మతాన్ని సృష్టించినాడు ముండా సముదాయ సభ్యులు త్వరలోనే ఈ మతంలోకి చేరడం ప్రారంభించారు ఇది బ్రిటిష్ కార్యకలాపాలకు సవాలుగా మారింది బీర్సా ఇట్లు నిజమైన శత్రువులు బ్రిటిష్ క్రైస్తవం మిషనరీలు అని బహిరంగంగా ప్రకటించినాడు ముండా తిరుగుబాటుకు కారణం తెగ సాంప్రదాయ భూమి వ్యవస్థను ధ్వంసం చేసిన వలన స్థానిక అధికారులచే అన్యాయమైన భూమి కబ్జా పద్ధతులు బీర్సాముండా బ్రిటిష్ క్రైస్తవం మిషనరీలను సవాలు చేయడం మూఢ కురావోన్ సముదాయాలలో పాటు మతమార్పిడి కార్యకలాపాలకు వ్యతిరేకంగా తిరగబడటంతో ప్రసిద్ధి ఆయన చిత్రపటం భారత పార్లమెంట్ మ్యూజియంలో ఉన్నది ప్రారంభ జీవితం 1875 నుండి 18 86 వరకు మీర్సముండా 15 నవంబర్ 1875 రోజున అప్పటి బెంగాల్ ప్రెసిడెన్సియల్ లోని రాంచీ జిల్లాలో ప్రస్తుతం ఝార్ఖండ్లోని కుంటి జిల్లాలో ఉన్న పులిహాత్తు గ్రామంలో జన్మించినాడు ఆయన జన్మించిన రోజు గురువారం కావడంతో అప్పట్లో ప్రజాబలం ఉన్న ముండా సాంప్రదాయం ప్రకారం ఆరోజును సూచించే పేరును ఆయనకు పెట్టారు అయితే కొన్ని ఆధారాలు ప్రకారం ఆయన 1875లో కాకుండా 18 జులై 18 72 రోజున జన్మించినాడని కూడా పేర్కొంటారు జానపద గీతాలు ఆయన జన్మస్థలం విషయంలో గందరగోళం కనిపిస్తుంది కొన్ని పాటలు పులిహాత్తును మరికొన్ని సెల్ కార్డును ఆయన జన్మస్థలం గా కోరుకుంటూ జన్మస్థలం కూడా పులిహాతు ఆయన జన్మస్థలమునే వాదనకు ఆధారంగా బీర్సా అన్నయ్య కొంత ముండా అక్కడ నివసించేవాడని ఆయన ఇల్లు ఇప్పటికీ శిథిలావస్థలో ఉన్నప్పటికీ అక్కడే ఉందని పేర్కొంటారు బీర్సా తండ్రి సుగుణ ముండా తల్లి పనస ముండా ఉపాధి కోసం కూలీలుగా సజ్జ దారి లేదా పంటలు భాగస్వాములుగా రైతులు పనిచేయడానికి పులిహాతును విడిచి బీర్బంకి కి సమీపంలోనిపాడు వెళ్లారు కురుంబాడులో బీర్సా అన్నయ్య కొంత అక్క దస్కీ జన్మించినారు అక్కడి నుంచి కుటుంబం బాంబాకు తరలి వెళ్ళింది అక్కడ బీర్సా మరో అక్క చెంప జన్మించినారు బీర్సా బాల్యంలో ఎక్కువ కాలం తన తల్లిదండ్రులతో కలిసి చలికాడలో గడిపినాడు ఆయన బాల్యం సాధారణ మూఢ బాలుడి బాల్యానికి పెద్దగా భిన్నంగా ఉండేది కాదు జానపద కథనాల ప్రకారం ఆయన తన స్నేహితులతో కలిసి ఇసుక దుమ్ములో ఆడుకుంటూ పెరిగినాడు శరీర ధారుఢ్యంతో అందమైన రూపంతో ఎదిగినాడు ఆయన బొంద అడవిలో గొర్రెలను మీపివాడు పెరిగి కొద్దీ వేణువు వాయించడం పై ఆసక్తి పెంచుకున్నాడు అందులో నైపుణ్యం సంపాదించినాడు ఆయన చేతిలో గుమ్మడికాయతో తయారుచేసిన ఒక తీగ వాయిద్యం అయిన తుల నడుముకు వేలాడే వేణువు ఉండేది ఆయన బాల్యంలో ఉత్సాహభరితమైన సమయాలను అకార గ్రామంలోని కుస్తీ మైదానంలో గడిపేవాడు అయితే ఆయనతో కలిసి తిరిగిన ఆయన సమకాలికుల్లో ఒక ఆదర్శప్రాయుడైన వ్యక్తి బీర్సా కొన్ని విచిత్రమైన విషయాలు మాట్లాడడం విన్నాడు పేదరికం కారణంగా బీర్సాను ఆయన మేనమామ గ్రామమైన ఆయుబాతుకు పంపించినారు ఆయన పెద్ద అన్నయ్య కొంత ముండా 10 సంవత్సరాల వయసులో కుండి బర్తోలికి వెళ్లి అక్కడ ఒక ముండా వ్యక్తి వద్ద సేవలో చేరినాడు వివాహం చేసుకుని ఎనిమిది సంవత్సరాలు అక్కడనే నివసించిన తరువాత తన తండ్రి తమ్ముడు ఉన్న చల్ కాడుకు తిరిగి వచ్చాడు బీర్సా ఆయుబాదులో రెండు సంవత్సరాలు నివసించినాడు అక్కడ ఆయన జైపాల్ నాగు నిర్వహించే సలుగా పాఠశాలలో చదువుకున్నాడు బీర్సాను అభిమానించే ఆయన తల్లి చెల్లెలు జోనీ వివాహం చేసుకుని కొత్త ఇంటికి వెళ్లినప్పుడు బీర్సా ఆమెతో కలిసి కట్టంగకు వెళ్ళాడు అక్కడ క్రైస్తవ మతంలోకి మారిన కొన్ని కుటుంబాలను సందర్శించే ఒక క్రైస్తవ మిషనరీతో ఆయనకు పరిచయం ఏర్పడింది క్రైస్తవ మిషనరీలు గిరిజనులను క్రైస్తవ మతంలోకి మారుస్తున్నారని బీర్సా ముండా త్వరలోనే అర్థం చేసుకున్నాడు ఆయన క్రైస్తవ మిషనరీలను ప్రశ్నించడం ప్రారంభించి ముండా కు రావు సమాజాతులతో కలిసి మతమార్పిడి కార్యకలాపాలకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసినాడు బీర్సా చదువులో ప్రతిభావంతుడు కావడంతో జైపాల్ నాగ్ ఆయనను జర్మన్ మిషన్ పాఠశాలలో చేరాలని సిఫారసు చేసినారు బీర్సా క్రైస్తవ మతంలోకి మారాడు ఆ మతంలో ఆయనను బీర్సా డేవిడ్ అనే పేరు పెట్టినారు అది తరువాత బీర్సా దావుదుగా మారింది కొన్ని సంవత్సరాలు చదివిన తర్వాత ఆయన జర్మన్ మిషన్ పాఠశాల విడిచిపెట్టినాడు 1886 నుండి 1890 వరకు చాయ్ బాషాలో బీర్సా నివసించిన కాలం ఆయన జీవితంలో నిర్మాణాత్మక దశగా నిలిచింది ఈ కాలాన్ని జర్మన్ రోమన్ క్యాథలిక్ క్రైస్తవ మత ప్రచార ఉద్యమాల కారణంగా గుర్తించినారు స్వాతంత్ర పోరాటం నేపథ్యంలో సుగుణ ముండ తన కుమారుడిని పాఠశాల నుంచి తీసివేశారు 1890 విడిచిన కొద్ది కాలానికి బీర్సా ఆయన కుటుంబం జర్మన్ మిషన్ సభ్యత్వానికి విడిచిపెట్టి క్రైస్తవ మతాన్ని స్వీకరించడం మానివేసి తమ అసలు సాంప్రదాయ గిరిజన మత వ్యవస్థకు తిరిగి వచ్చినారు పెరుగుతున్న సర్దార్ ఉద్యమం నేపథ్యంలో ఆయన గర్వారాను విడిచి పెట్టాడు ప్రాంతంలో ఫిరంగిలు చెందిన గిడియా నాయకత్వంలో రక్షిత అడవుల్లో మూండాల సాంప్రదాయ హక్కుల పై విధించిన ఆంక్షలు కారణంగా ప్రజల్లో ఏర్పడిన అసంతృప్తి నుంచి ఉద్భవించిన ఉద్యమంలో ఆయన పాల్గొన్నారు 1894 మధ్యకాలంలో గ్రామాల్లోని ప్రభుత్వానికి చెందిన అన్ని బంజరు భూములను 1882 నాటి ఇండియన్ ఫారెస్ట్ యాక్ట్, 7 ప్రకారంగా రక్షిత అడవులుగా ప్రకటించినారు పశ్చిమ సింగ్ లో లోహర్తగా మాదిరిగానే అటవీ భూముల సర్వే హక్కుల నిర్ణయ ప్రక్రియలు ప్రారంభించబడ్డాయి అటవీ ప్రాంతంలోని గ్రామాలను గ్రామ నివాస ప్రాంతాలు గ్రామాల అవసరాలకు సరిపడే సాగుకు అనువైన బంజరు భూములతో కూడిన అనుకూల పరిణామంలోని భాగాలుగా అవిభజించినారు 1894 నాటికి బీర్సా బలమైన యువకుడిగా చురుకైన తెలివైన వ్యక్తిగా



ఎదిగినాడు వర్షాల కారణంగా దెబ్బతిన్న గోర్బి రా లోని డుంబారి చెరువును మనమస్తు చేసే పనిని ఆయన చేపట్టినాడు పశ్చిమ సింగ్ భూమ్ జిల్లాలోని శంకర గ్రామ పరిసర ప్రాంతంలో కొంతకాలం గడుపుతున్నప్పుడు ఆయనకు తగిన సహచరి ఒకరు పరిచయమయ్యారు ఆయన ఆమె తల్లిదండ్రులకు నగలు ఇచ్చి వివాహం చేసుకోవాలని తన ఆలోచనను వివరించినాడు అయితే తరువాత జైలు నుంచి తిరిగి వచ్చినప్పుడు ఆమె తన పట్ల విశ్వాసం గా లేదని గుర్తించి ఆమెను విడిచి పెట్టినాడు చెలికాడులో ఆయనకు సేవ చేసిన మరో మహిళ సోదరి జైలు నుంచి విడుదలైన తరువాత కోయస్సార్ కు చెందిన మధుర ముండా కుమార్తె కాళీ ఉండ వద్ద ఉండే మహిళ అలాగే జియోరికి చెందిన జాగా ముండా భార్య బిరుసను వివాహం చేసుకోవాలని పట్టుబట్టారు ఆయన వారిని మందలించి జగాముండా భార్యను తన భర్త వద్దకు తిరిగి వెళ్ళమని సూచించినాడు బీర్సాతో కలిసి నివసించిన మరో ప్రసిద్ధ మహిళ బురుండికి చెందిన సాలి తన జీవితంలోని తరువాత దశలో బీర్సా ఈకపత్నివ్రతమును ప్రోత్సహించినాడు బీర్సా రైతులలోని హత్యల్పస్తాయి అయినా రైతుల వర్గం నుంచి ఎదిగాడు ఇతర ప్రాంతాల్లో అదే పేరుతో పిలువబడే రైతులతో పోలిస్తే ముండారి కంటి వ్యవస్థలో రైతులకు చాలా తక్కువ హక్కులు ఉండేవి అన్ని ప్రత్యేక హక్కులు వ్యవస్థను స్థాపించిన వంశానికి చెందిన సభ్యుల ఆధీనంలో ఉండగా రైతులు స్థితి పంటలు భాగస్వాముల స్థాయిని మించేది కాదు చిన్నతనంలో ఉపాధి కోసం ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి వెళ్ళవలసి వచ్చిన బీర్సా అనుభవం ఆయనకు వ్యవసాయ సమస్యలు అటవీ వ్యవహారాలపై అవగాహన కల్పించింది ఆయన తన పరిసరాల్లో జరుగుతున్న ఉద్యమానికి నిష్క్ర యాత్మక ప్రేక్షకుడు కాకుండా చులకన భాగస్వామిగా మారినాడు ఈరోజు బీర్సా ముండా గారి జయంతి సందర్భంగా అభినందనలు శు భాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బిసి ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవాధ్యక్షుడు మరియు బిసి ఐఎఫ్ సెట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

జాతీయ స్థాయి క్రీడా పోటీలకు హాజరై

క్రీడాకారులను ప్రోత్సహించిన మాద్రి పృథ్వీరాజ్ గారు..







నవంబర్ 15. ఎం. నవీన్ మహాన్ న్యూస్ ప్రతినిధి.9966132767. పటాన్చెరులోని +ఎవీజ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్లో లక్ష్యం షోటోఖాన్ అకాడమీ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన 5వ జాతీయ ఓపెన్ కరాటే ఁ కుంగ్ఫు ఆల్ స్టైల్ ఛాంపియన్షిప్ కార్యక్రమానికి మాద్రి పృథ్వీరాజ్ గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన క్రీడాకారులను అభినందించి, వారి ప్రతిభను ప్రశంసించారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదలతో పాటు శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. మార్షల్ ఆర్ట్స్ ఆత్మరక్షణకు ఎంతో ఉపయోగపడతాయని, యువత ఇలాంటి క్రీడల్లో మరింతగా రాణించాలని ఆకాంక్షించారు. పోటీలను విజయవంతంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. గౌతమ్ నగర్ కాలనీలో కాళీమాత పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్ గారు.. పటాన్చెరు డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్ కాలనీలో ఒడిశా రాష్ట్రానికి చెందిన స్థానిక ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించిన కాళీమాత పూజా కార్యక్రమంలో మాద్రి పృథ్వీరాజ్ గారు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల మధ్య ఐక్యతను, సోదరభావాన్ని, సాంస్కృతిక సంప్రదాయాలను మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు.



మహాన్ న్యూస్ నవంబర్ 15 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్. మియాపూర్ లో నిర్వహించిన కూన సత్యం గౌడ్ మాతృమూర్తి కీర్తిశేషులు కూన లలిత గారి దశదిన కర్మ కార్యక్రమానికి మేడ్చల్-- మల్కాజ్గిరి డిసిసి ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో కూన రాఘవేందర్ గౌడ్, కూన మురళి గౌడ్ కూన జగదీష్ గౌడ్ కూన జగదీష్ గౌడ్, కూన రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మార్కాపూడి కాంతమ్మ గారి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించిన డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు.



చందర్లపాడు గ్రామానికి చెందిన తమ బంధువు మార్కాపూడి కాంతమ్మ గారు మరణించడంతో నందిగామ మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన అంత్యక్రియల కార్యక్రమానికి హాజరైన డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు, బంధుమిత్రులతో కలిసి కాంతమ్మ గారి భౌతిక కాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కాంతమ్మ గారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

ఆంధ్రప్రదేశ్‌కు తుఫాన్ ముప్పు..

ఉత్తరాంధ్రకు ఆరెంజ్ అలర్ట్!



నవంబర్ 15. ఎం.నవీన్ మహాన్ న్యూస్ ప్రతినిధి. 9966132767. విశాఖపట్నం: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం రానున్న గంటల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. నవంబర్ 16 నాటికి తుఫాన్గా, 18 నాటికి తీవ్ర తుఫాన్గా మారే అవకాశం ఉందని హెచ్చరించింది. తుఫాన్ ప్రభావంతో నవంబర్ 18, 19 తేదీల్లో ఉత్తరాంధ్ర జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసినట్లు సమాచారం. ఉత్తరాంధ్ర తీర ప్రాంతం వైపు తుఫాన్ కదిలే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని, వాతావరణ శాఖ తాజా హెచ్చరికలను గమనించాలని సూచించారు.

ప్రభుత్వ పాఠశాలల అడ్మిషన్లలో దేశంలోనే తెలంగాణ అగ్రగామి

: యోగితారాణా



నవంబర్ 15. ఎం. నవీన్ మహాన్ న్యూస్ ప్రతినిధి. 9966132767. అన్ని రాష్ట్రాల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతున్నా... తెలంగాణ మాత్రమే అడ్మిషన్లలో అగ్రగామిగా ఉందని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా వెల్లడించారు. శనివారం హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంకతో కలిసి బోరబండలోని తెలంగాణ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను ఆమె సందర్శిం చారు. విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులతో ఆమె సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా యోగితారాణా మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలనే ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి సంకల్పం మేరకు రూ.30 వేల కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్రవ్యా ప్తంగా అన్ని రూరల్ మండలాల్లో ఒకటి చొప్పున 120 తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను ప్రారంభించనున్నామని తెలిపారు. టెండర్ల ప్రక్రియ ముగిసిందని, వచ్చే విద్యా సంవత్సరానికల్లా పనులు పూర్తిచేసి అడ్మిషన్లు ప్రారంభిస్తామన్నారు.

కీర్తిశేషులు కూన లలిత గారికి ఘనమైన నివాళులు అర్పించిన కూన శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్.

మహాన్ న్యూస్

మోదీపై అవినీతి మరక లేదు!

పుణె: కాంగ్రెస్ పార్టీపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని గత 12 ఏళ్ల పాలనలో ఆయనపై కనీసం నాలుగు అణాల అవినీతి ఆరోపణ కూడా రాలేదని వ్యాఖ్యానించారు. అదే కాంగ్రెస్ గత పదేళ్ల పాలనలో రూ.12 లక్షల కోట్ల విలువైన కుంభకోణాలకు పాల్పడిందని ఆరోపించారు. మహారాష్ట్రలోని పుణెలో ఆదివారం నిర్వహించిన బహిరంగ సభలో అమిత్‌షా మాట్లాడుతూ కాంగ్రెస్‌పై రాజకీయ విమర్శలు చేశారు. వరుసగా మూడు లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి పాలవడంతో ఆ పార్టీ తీవ్ర అసహనానికి గురవుతోందని ఎద్దేవా చేశారు.

కాంగ్రెస్‌కు పదేళ్లు అవకాశం ఇచ్చారు

దేశ ప్రజలు కాంగ్రెస్‌కు పదేళ్లపాటు పాలించే అవకాశం ఇచ్చారని, ఆ సమయంలో భారీ అవినీతి, కుంభకోణాలు చోటుచేసుకున్నాయని అమిత్‌షా ఆరోపించారు. అందుకే ప్రజలు కాంగ్రెస్‌ను అధికారానికి దూరం చేసి నరేంద్ర మోదీకి పాలనా బాధ్యతలు అప్పగించారని పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం పారదర్శక పాలన అందిస్తోందని, ఆయనపై అవినీతి ఆరోపణలు లేకపోవడమే ఇందుకు నిదర్శనమని వ్యాఖ్యానించారు.

రాహుల్ విదేశీ పర్యటనలు ఆపాలి

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీపై అమిత్‌షా ఘాటైన వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ వేదికలపై భారత్ ప్రతిష్ఠను దెబ్బతీయడం ద్వారా అధికారంలోకి రావడం సాధ్యం కాదన్నారు. నిజంగా అధికారం కావాలంటే విదేశీ పర్యటనలను



తగ్గించి దేశంలోని గ్రామాల్లో పర్యటించాలని సూచించారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వారి విశ్వాసాన్ని పొందాలని వ్యాఖ్యానించారు. ప్రపంచ దేశాలు ప్రధాని మోదీ నాయకత్వాన్ని, భారత అభివృద్ధి ప్రయాణాన్ని ప్రశంసిస్తున్నాయని, అలాంటి సమయంలో దేశ ప్రతిష్ఠను దిగజార్చేలా రాహుల్ వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ కార్యకర్తలు కూడా ఇదే వైఖరిని అనుసరిస్తే మరో 30 ఏళ్లపాటు ఆ పార్టీ అధికారంలోకి రాదని జోస్యం చెప్పారు.

భారత్ సమిట్ వ్యాఖ్యలతో రాజకీయ దుమారం

హైదరాబాద్‌లో కాంగ్రెస్ నిర్వహించిన 'భారత్ సమిట్--2026'లో రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలు తాజా రాజకీయ వివాదానికి కారణమయ్యాయి. 2014లోనే భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో మార్పులు చోటుచేసుకున్నాయని, ఎన్నికల ప్రక్రియలో అక్రమాలు జరిగాయని రాహుల్ ఆరోపించారు. ఎన్నికల వ్యవస్థలోకి భారీగా నగదు ప్రవహించిందని, ప్రజాస్వామ్య ప్రక్రియపై ప్రభావం పడిందని వ్యాఖ్యానించారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఓటు వేసిన సుమారు 14 కోట్ల మంది ప్రజలను కొన్ని నెలల తర్వాత ఓటర్లు కానివారిగా లేదా ఉనికిలో లేనివారిగా ప్రకటించారంటూ ఎన్నికల ప్రక్రియ విశ్వసనీయతపై ప్రశ్నలు లేవనెత్తారు.

రాహుల్ వ్యాఖ్యలకు అమిత్‌షా కౌంటర్

భారత్ సమిట్ వేదికగా రాహుల్ చేసిన వ్యాఖ్యలను అమిత్‌షా తీవ్రంగా తప్పుబట్టారు. దేశంలోని ప్రజాస్వామ్య వ్యవస్థపై అంతర్జాతీయ వేదికల్లో విమర్శలు చేయడం ద్వారా రాజకీయ ప్రయోజనం పొందలేరని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల పరాజయాలను విశ్లేషించుకోవాలని సూచించారు. ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలపై పోరాడితేనే రాజకీ యంగా బలపడే అవకాశం ఉంటుందని వ్యాఖ్యానించారు.

మాటల యుద్ధంతో మరింత వేడెక్కిన రాజకీయం

భారత్ సమిట్ వ్యాఖ్యల నేపథ్యంలో బీజేపీ, కాంగ్రెస్ మధ్య రాజకీయ విమర్శలు మరింత తీవ్రతరం అయ్యాయి. ఒకవైపు మోదీ పాలనలో అవినీతి లేదని బీజేపీ నేతలు చెబుతుండగా, మరోవైపు ఎన్నికల ప్రక్రియ పారదర్శకత, ప్రజాస్వామ్య సంస్థల పనితీరుపై కాంగ్రెస్ ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఇరుపార్టీల మధ్య ఈ రాజకీయ పోరు రానున్న రోజుల్లో మరింత ముదిరే సూచనలు కనిపిస్తున్నాయి.

అయ్యప్ప భక్తులకు శుభవార్త..

శబరిమల అయ్యప్ప స్వామి మండల, మకరవిళక్కు పూజల సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో అయ్యప్ప భక్తులకు దక్షిణ మధ్య రైల్వే తీపి కబురు అందించింది. తెలుగు రాష్ట్రాల నుంచి కేరళలోని కొల్లాంకు భారీగా తరలివెళ్లే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్, చర్లపల్లి, మచిలీపట్నం ప్రాంతాల నుంచి కొల్లాం వరకు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను నడపనున్నట్లు ప్రకటించింది.

చర్లపల్లి -- కొల్లాం ప్రత్యేక రైళ్లు (07180 / 07181)

చర్లపల్లి నుంచి కొల్లాం వెళ్లే ప్రత్యేక రైలు (నంబర్ 07180) నవంబర్ 20 నుంచి డిసెంబర్ 25 వరకు ప్రతి శుక్రవారం రాత్రి 11:45 గంటలకు బయలుదేరి, మరుసటి రోజు ఉదయం 7:55 గంటలకు కొల్లాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొల్లాం -- చర్లపల్లి స్పెషల్ రైలు (నంబర్ 07181) నవంబర్ 22 నుంచి డిసెంబర్ 27 వరకు ప్రతి ఆదివారం ఉదయం 10:40 గంటలకు కొల్లాంలో బయలుదేరి, మరుసటి రోజు రాత్రి 7:00 గంటలకు చర్లపల్లికి చేరుకుంటుంది. ఈ రైలు నల్గొండ, మిర్యాలగూడ, నడికుడి, పిడుగురాళ్ల, గుంటూరు, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, నెల్లూరు మీదుగా ప్రయాణిస్తుంది. తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లోని పెరంబూర్, అరక్కోణం, కాట్పాడి, జోలార్‌పేటై, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, పొదనూర్, పాలక్కాడ్, త్రిసూర్, అలువా, ఎర్నాకులం టౌన్, కొట్టాయం, చంగనస్సేరి, తిరువల్ల, చెంగన్నూర్, మావేలికర, కాయంకుళం, కరుణాగపల్లి, శాస్తాంకోట తదితర కీలక స్టేషన్లలో ఈ రైలు ఆగుతుంది.

హైదరాబాద్ -- కొల్లాం ప్రత్యేక రైళ్లు (07193 / 07194)

హైదరాబాద్ నుంచి కొల్లాం వెళ్లే ప్రత్యేక రైలు (నంబర్ 07193) డిసెంబర్ 5 నుంచి డిసెంబర్ 26 వరకు ప్రతి శనివారం రాత్రి 11:10 గంటలకు బయలుదేరి, సోమవారం ఉదయం 7:15 గంటలకు కొల్లాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొల్లాం -- హైదరాబాద్ ప్రత్యేక రైలు (నంబర్



07194) డిసెంబర్ 7 నుంచి డిసెంబర్ 28 వరకు ప్రతి సోమవారం ఉదయం 10:55 గంటలకు బయలుదేరి, మరుసటి రోజు సాయంత్రం 6:30 గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది. ఈ సర్వీసు సికింద్రాబాద్, చర్లపల్లి, నల్గొండ, మిర్యాలగూడ, నడికుడి, పిడుగురాళ్ల, గుంటూరు, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, నెల్లూరు స్టేషన్ల మీదుగా సాగుతుంది. అలాగే పెరంబూర్, అరక్కోణం, కాట్పాడి, జోలార్‌పేటై, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, పొదనూర్, పాలక్కాడ్, త్రిసూర్, అలువా, ఎర్నాకులం టౌన్, కొట్టాయం, చంగనస్సేరి, తిరువల్ల, చెంగన్నూర్, మావేలికర, కాయంకుళం స్టేషన్లలో హాల్ట్ కల్పించారు.

మచిలీపట్నం -- కొల్లాం ప్రత్యేక రైళ్లు (08539 / 08540)

ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రయాణించే భక్తుల కోసం మచిలీపట్నం -- కొల్లాం మధ్య మరో ప్రత్యేక రైలును అందుబాటులోకి తెచ్చారు. రైలు నంబర్ 08539 నవంబర్ 22 నుంచి జనవరి 24 వరకు ప్రతి ఆదివారం ఉదయం 9:20 గంటలకు మచిలీపట్నంలో బయలుదేరి, మరుసటి రోజు రాత్రి 9:30 గంటలకు కొల్లాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో రైలు నంబర్ 08540 నవంబర్ 24 నుంచి జనవరి 26 వరకు ప్రతి మంగళవారం మధ్యాహ్నం 2:30 గంటలకు కొల్లాంలో బయలుదేరుతుంది. ఈ రైలు విజయనగరం, విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు మీదుగా కొల్లాం చేరుకుంటుంది. శబరిమల యాత్రకు సిద్ధమవుతున్న భక్తులు ఈ ప్రత్యేక రైలు సర్వీసులను వినియోగించుకోవాలని రైల్వే వర్గాలు సూచించాయి. ప్రత్యేక రైళ్ల సమయాలు, సర్వీసుల నిర్వహణలో మార్పులు ఉండే అవకాశం ఉన్నందున, ప్రయాణికులు అధికారిక సమాచారం, టికెట్ బుకింగ్, బెర్తుల లభ్యత కోసం ఇండియన్ రైల్వేస్ లేదా ఐఆర్‌సీటీసీ (×=జుజ) వెబ్‌సైట్, యాప్‌ను పరిశీలించాలని అధికారులు స్పష్టం చేశారు.

నెహ్రూ వారసత్వాన్ని చెరిపేయడం సాధ్యం కాదు!

న్యూఢిల్లీ: భారత తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ చారిత్రక వారసత్వాన్ని కించపరిచేందుకు బీజేపీ, ఆరెస్సెస్ పథకం ప్రకారం వ్యవహరిస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. స్వాతంత్ర్యానంతర భారతదేశ నిర్మాణంలో నెహ్రూ పోషించిన పాత్రను తక్కువ చేసి చూపేందుకు గత కొన్నేళ్లుగా ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించింది. అయితే భారతదేశ భావనలో నెహ్రూ ఆలోచనలు అంతర్భాగమని, దేశ చరిత్ర నుంచి ఆయనను వేరు చేయడం ఎవరికీ సాధ్యం కాదని స్పష్టం చేసింది. దిల్లీలో నిర్వహించిన 'నెహ్రూ మెమోరియల్ యూత్ ఫెస్టివల్--2026' ముగింపు సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ ఈ వ్యాఖ్యలు చేశారు.

వ్యూహాత్మకంగా కించపరిచే ప్రయత్నాలు

నెహ్రూ చేసిన చారిత్రక సేవలను తుడిచిపెట్టేందుకు ఉద్దేశపూర్వకంగా విషప్రచారం చేస్తున్నారని జైరాం రమేశ్ ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత పార్లమెంటు లోపల, బయట నెహ్రూ వారసత్వాన్ని అప్రతిష్ఠపాలు చేయడం బీజేపీ, ఆరెస్సెస్ వ్యూహంలో భాగంగా మారిందని విమర్శించారు. ఇలాంటి ప్రయత్నాలను భావోద్వేగాలతో కాకుండా తార్కికత, విజ్ఞానం, వాస్తవాలతో ఎదుర్కోవాలని యువతకు పిలుపునిచ్చారు.

యువత చరిత్రను అధ్యయనం చేయాలి

చారిత్రక పత్రాలను ఆనాటి పరిస్థితులు, సామాజిక, రాజకీయ నేపథ్యాలకు అనుగుణంగా అధ్యయనం చేయాలని జైరాం రమేశ్ సూచించారు. చరిత్రలోని అంశాలను సందర్భం నుంచి వేరు చేసి విశ్లేషించడం వల్ల వాస్తవాలు వక్రీకరణకు గుయ్యే ప్రమాదం ఉందన్నారు. యువ పరిశోధకులు, విద్యార్థులు 'నెహ్రూ ఆర్కైవ్' వంటి ప్రామాణిక ఆధారాలను పరిశీలించాలని కోరారు. చరిత్ర రచనలో ఆధారాల ప్రామాణికత,



వాస్తవ విశ్లేషణకు ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు.

రాజకీయాల్లో నెహ్రూ లాంటి వారు అరుదు

నెహ్రూ కేవలం గొప్ప ప్రధానమంత్రి మాత్రమే కాదని, మానవతావాది, సున్నిత మనస్తత్వం కలిగిన మంచి వ్యక్తి అని జైరాం రమేశ్ కొనియాడారు. రాజకీయాల్లో ఇలాంటి వ్యక్తిత్వం కలిగిన నాయకులు చాలా అరుదుగా కనిపిస్తారని అన్నారు. మహాత్మా గాంధీ తన మరణానికి 19 రోజుల ముందు నెహ్రూకు రాసిన లేఖను ఈ సందర్భంగా గుర్తుచేశారు. నెహ్రూ దీర్ఘకాలం జీవించి భారతదేశానికి ఆభరణంగా నిలవాలని గాంధీ ఆకాంక్షించిన విషయాన్ని ప్రస్తావించారు.

రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర

భారత రాజ్యాంగ నిర్మాణం, స్వాతంత్ర్యానంతర దేశాభివృద్ధిలో నెహ్రూ కీలక పాత్ర పోషించారని జైరాం రమేశ్ పేర్కొన్నారు. రాజ్యాంగ పరిషత్తు ఏర్పాటు, రాజ్యాంగ నిర్మాణ ప్రక్రియలో ఆయన పాత్రను గుర్తుచేశారు. ఈ విషయంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కూడా నెహ్రూ కృషిని అంగీకరించారని తెలిపారు. దేశ ఆర్థిక విధానాలకు పునాదులు వేయడం, అలీన విధానాన్ని విదేశాంగ విధానంలో భాగంగా ముందుకు తీసుకెళ్లడం వంటి అంశాల్లో నెహ్రూ దార్శనికత స్పష్టంగా కనిపిస్తుందని అభిప్రాయపడ్డారు.

చరిత్రకారుల కంటే వక్రీకర్తలే ఎక్కువ!

దేశంలో ప్రస్తుతం చరిత్రను అధ్యయనం చేసేవారి కంటే చరిత్రను వక్రీకరించే వారి సంఖ్య పెరిగిపోయిందని జైరాం రమేశ్ విమర్శించారు. ప్రధాని మోదీనే అతిపెద్ద చరిత్ర వక్రీకర్తగా అభివర్ణించారు. ఇలాంటి ప్రచారాలను ఎదుర్కోవడానికి జ్ఞానం, పరిశోధన, ప్రామాణిక చారిత్రక ఆధారాలే సరైన మార్గాలని స్పష్టం చేశారు.

నెహ్రూ జయంతి సందర్భంగా నివాళులు

1889 నవంబర్ 14న అలహాబాద్‌లో జన్మించిన జవహర్‌లాల్ నెహ్రూ స్వాతంత్ర్యానంతరం భారతదేశ తొలి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. 1964 మే 27న ఆయన కన్నుమూశారు. నెహ్రూ జయంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఆయనకు నివాళులర్పించారు. దేశ నిర్మాణంలో ఆయన అందించిన సేవలు, ప్రజాస్వామ్య విలువలు, లౌకికవాదం, శాస్త్రీయ దృక్పథం నేటికీ ప్రాధాన్యం కలిగి ఉన్నాయని కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు.

రాజకీయంగా వేడెక్కుతున్న చరిత్ర చర్చ

నెహ్రూ వారసత్వంపై కాంగ్రెస్ చేసిన వ్యాఖ్యలు, బీజేపీపై జైరాం రమేశ్ విమర్శలు మరోసారి దేశ రాజకీయాల్లో చరిత్రకు సంబంధించిన చర్చను తెరపైకి తెచ్చాయి. స్వాతంత్ర్యానంతర భారత నిర్మాణంలో వివిధ నాయకుల పాత్ర, చారిత్రక సంఘటనల విశ్లేషణపై అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

జగ్గారెడ్డి దంపతులకు వివాహ పత్రిక అందజేసిన రమేష్ పటేల్ దంపతులు

సంప్రదాయబద్ధంగా శాలువలతో సత్కరించి, స్వీట్లు అందజేసిన వధువు కుటుంబ సభ్యులులి

మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి

నవంబర్ :15 ఈ నెల 25న సంగారెడ్డి గంజ్ మైదాన్‌లో భరత్ సాయి రెడ్డి, పాలక్ పటేల్ వివాహం టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, నిర్మలా జగ్గారెడ్డి దంపతులకు కాబోయే వియ్యంకుడు రమేష్ పటేల్ దంపతులు ఆదివారం వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. సంగారెడ్డి పట్టణంలోని రామ్‌నగర్‌లో గల జగ్గారెడ్డి స్వగృహానికి విచ్చేసిన రమేష్ పటేల్ దంపతులు సంప్రదాయబద్ధంగా జగ్గారెడ్డి దంపతులను శాలువలతో సత్కరించి, స్వీట్లు అందజేసి వివాహానికి ఆహ్వానించారు. జగ్గారెడ్డి, నిర్మల



దంపతుల కుమారుడు భరత్ సాయి రెడ్డి, రమేష్ పటేల్ దంపతుల కుమార్తె పాలక్ పటేల్ వివాహం ఈ నెల 25న సంగారెడ్డి పట్టణంలోని గంజ్ మైదాన్‌లో జరగనున్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో కాబోయే వధూవరులు భరత్ సాయి రెడ్డి, పాలక్ పటేల్‌తో పాటు జగ్గారెడ్డి కుమార్తె జయారెడ్డి, అల్లుడు గుణ చైతన్య రెడ్డి, ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

శ్రీవారి భక్తులకు ఎస్వీ మ్యూజియం ఎంట్రీ

కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమల క్షేత్రంలో నూతనంగా ఆధునీకరించిన శ్రీ వేంకటేశ్వర మ్యూజియం (ఎస్వీ మ్యూజియం) భక్తులను విశేషంగా ఆకట్టుకునేందుకు సిద్ధమైంది. తిరుమల ప్రాశస్త్యం, సనాతన ధర్మ వైభవం, వేల ఏళ్ల చారిత్రక సంపదను ప్రతిబింబించేలా ప్రపంచ స్థాయి ప్రమాణాలతో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఈ మ్యూజియాన్ని తీర్చిదిద్దింది. నవంబర్ 16 నుంచి ఈ మ్యూజియం సాధారణ భక్తుల సందర్శనార్థం పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానుంది.

టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) సాంకేతిక సహకారంతో నాలుగు అంతస్తుల్లో, దాదాపు లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ మ్యూజియాన్ని అభివృద్ధి చేశారు. ఇందులో మొత్తం 14 ప్రత్యేక గ్యాలరీలను ఏర్పాటు చేశారు. దాదాపు 8,000కు పైగా పురాతన కళాఖండాలు, చారిత్రక ఆధారాలు, అరుదైన రాతి, కాంస్య శిల్పాలు, నాణేలు, పురాతన ఆయుధాలు, పూజా సంప్రదాయ వస్తువులతో పాటు ఆధునిక డిజిటల్ ప్రదర్శనలను ఇక్కడ కొలువుదీర్చారు. ఈ మ్యూజియంలో ప్రత్యేక ఆకర్షణగా 'బ్రహ్మాండం గ్యాలరీ' నిలవనుంది. విశ్వం, సృష్టి రహస్యాలు, బ్రహ్మాండ విస్తృతిని భక్తులకు కళ్లకు కట్టేలా అత్యాధునిక సాంకేతికతతో దీనిని రూపొందించారు. హోలోగ్రాఫిక్ ప్రదర్శనలు, 360 డిగ్రీల సౌండ్ సిస్టమ్, డిజిటల్ విజువల్స్ ద్వారా సరికొత్త అనుభూతిని అందించేలా చర్యలు తీసుకున్నారు. అలాగే పదకవితా పితామహుడు తాళ్లపాక అన్నమాచార్యుల సంకీర్తనలు, సంప్రదాయ సంగీత వాయిద్యాల ప్రత్యేక గ్యాలరీ సంగీత, కళాభిమానులను విశేషంగా ఆకట్టుకోనుంది. శ్రీవారి చరిత్ర, ఆలయ నిర్మాణ పరిణామ క్రమాన్ని భవిష్యత్ తరాలకు సులువుగా వివరించేలా డిజిటల్ ఆర్కైవ్స్‌ను కూడా అందుబాటులోకి తెచ్చారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా 2026 సెప్టెంబర్ 16న ఈ నూతన మ్యూజియం ప్రారంభమైన సంగతి తెలిసిందే. కాగా, నవంబర్ 16 నుంచి సాధారణ భక్తుల సందర్శనార్థం టికెట్లను జారీ చేయనున్నారు. ఈ మ్యూజియం సందర్శనకు ప్రవేశ రుసుముగా ఒక్కొక్కరికి రూ. 50 చొప్పున నిర్ణయించారు. ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మ్యూజియాన్ని సందర్శించవచ్చు. టికెట్లను సాయంత్రం 4 గంటల వరకు మాత్రమే జారీ చేస్తారు. శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చే యాత్రికులు, పరిశోధకులు, విద్యార్థులకు ఈ మ్యూజియం ఒక అద్భుత ఆధ్యాత్మిక, చారిత్రక విజ్ఞాన వేదికగా నిలవనుంది.

ఏపీ, ఒడిశాలకు తుపాను హెచ్చరికలు జారీ..

ఆంధ్రప్రదేశ్, దక్షిణ ఒడిశా తీరాలకు వాతావరణ శాఖ తుపాను హెచ్చరికలు జారీ చేసింది. ఆగ్నేయ, దానిని ఆనుకుని ఉన్న నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం మరింత బలపడి తీవ్ర తుపానుగా మారే అవకాశముందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. ఇది ప్రస్తుతం ఉత్తర-వాయవ్య దిశగా గంటకు 15 కిలోమీటర్ల వేగంతో కదులుతోంది. ఐఎండీ విడుదల చేసిన బులెటిన్ ప్రకారం.. ఆదివారం మధ్యాహ్నం సమయానికి ఈ వాయుగుండం విశాఖపట్నానికి ఆగ్నేయంగా 960 కిలోమీటర్లు, ఒడిశాలోని గోపాల్‌పూర్‌కు 1070 కిలోమీటర్లు, చెన్నైకి తూర్పు-ఆగ్నేయంగా 800 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. అలాగే శ్రీలంకలోని ట్రింకోమలీకి ఈశాన్యంగా 620 కిలోమీటర్లు, అండమాన్ నికోబార్ దీవులలోని శ్రీ విజయపురానికి పశ్చిమ-నైరుతి దిశలో 680 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ వాయుగుండం సోమవారానికి (నవంబర్ 16) మధ్య బంగాళాఖాతంలో తుపానుగా మారుతుందని వాతావరణ శాఖ తెలిపింది. ఆ తర్వాత మంగళవారం (నవంబర్ 17) నాటికి పశ్చిమ-మధ్య బంగాళాఖాతంలో తీవ్ర తుపానుగా రూపాంతరం చెందే అవకాశం ఉంది. అనంతరం వాయవ్య దిశగా పయనిస్తూ మరో రెండు రోజుల్లో, అంటే గురువారం నాటికి ఆంధ్రప్రదేశ్ తీరం వైపు దూసుకువస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ తీవ్ర తుపాను ప్రభావం ప్రధానంగా కోస్తాంధ్రపై ఉండే అవకాశముందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది. దీనివల్ల గురు, శుక్రవారాల్లో ఉత్తరాంధ్ర జిల్లాల్లో బలమైన ఈదురుగాలులతో కూడిన భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, ఆర్టీజీఎస్ సీఈవో ప్రఖర్ జైన్ తెలిపారు. మంగళవారం వరకు కోస్తా తీరం వెంబడి గంటకు 40 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని, మత్స్యకారులు ఎట్టిపరిస్థితుల్లోనూ సముద్రంలోకి వేటకు వెళ్లరాదని స్పష్టం చేశారు. రైతులు, తీరప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గడచిన 20 రోజుల వ్యవధిలోనే బంగాళాఖాతంలో ఏర్పడి ఏపీ తీరం వైపు వస్తున్న మూడో తుపాను ఇది కావడం గమనార్హం. అక్టోబర్ 27న అత్యంత తీవ్ర తుపాను 'అర్నాబ్' నరసాపురం సమీపంలో తీరం దాటగా, ఆ వెంటనే నవంబర్ 3న తీవ్ర తుపాను 'మురసు' నెల్లూరు-నరసాపురం మధ్య తీరాన్ని తాకింది. వారం వ్యవధిలోనే వచ్చిన ఈ రెండు తుపాన్ల కారణంగా 15 మంది ప్రాణాలు కోల్పోవడంతో పాటు తీరప్రాంత జిల్లాల్లో పంటలు, మౌలిక వసతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఇప్పుడు మరో తీవ్ర తుపాను ముంచుకొస్తుండటంతో అధికార యంత్రాంగం అప్రమత్తమై ముందస్తు చర్యలు చేపట్టింది.

న్యూయార్క్‌కు మళ్లీ ఎయిరిండియా నాన్‌స్టాప్ విమానాలు.. 5 గంటల సమయం ఆదా

ఢిల్లీ, ముంబై నుంచి న్యూయార్క్‌కు నాన్‌స్టాప్ సర్వీసుల పునరుద్ధరణ

ఇంధనం కోసం రోమ్‌లో ఇకపై ఆగాల్సిన అవసరం లేకుండా ప్రయాణం

గతంలో 22 గంటలు పట్టిన ప్రయాణ సమయం 17 గంటలకు కుదింపు

ఇరాక్ గగనతలం అందుబాటులోకి రావడంతో సులువైన విమాన మార్గం

వివిధ మార్గాల్లో అధునాతన ఎయిర్‌బస్ ఏ350, బోయింగ్ 777 విమానాల సేవలు

భారత్ నుంచి అమెరికా వెళ్లే ప్రయాణికులకు ప్రముఖ విమానయాన సంస్థ ఎయిరిండియా తీపి కబురు అందించింది. ఢిల్లీ, ముంబై నగరాల నుంచి న్యూయార్క్‌కు నేరుగా నడిచే నాన్‌స్టాప్ విమాన సర్వీసులను సంస్థ అధికారికంగా పునరుద్ధరించింది. గగనతల ఆంక్షలు సడలించడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఈ మార్పు వల్ల ప్రయాణికులకు సుమారు 5 గంటల వరకు ప్రయాణ సమయం ఆదా కానుంది. గతంలో పశ్చిమాసియా పరిసరాల్లోని గగనతల ఆంక్షల కారణంగా ఎయిరిండియా విమానాలు సుదీర్ఘ మార్గంలో